VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

1 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

నంపుటి 7 • విజయవాడ మంగళవారం శ్రావణం 7-1880 [జూలై 29-1958] • సంచిక 129

రష్యా దౌత్య ప్రతినిధితో నాజర్ చర్చలు

లండన్, జూలై 27

బ్రిటిష్ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ ఈవేళ సోవియట్ దౌత్య ప్రతినిధితో దీర్ఘ సంభాషణలు సాగించారని కైరో రేడియో ప్రకటించింది.

హద్దుమీరిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని కేరళప్రభుత్వ ప్రకటన

తిరువనంతపురం, జూలై 27

జూలై 29 వ తేదీన నిర్బంధ వ్యతిరేక దినం జరుపవలసిందని రాష్ట్ర కాంగ్రెస్ చేసిన ప్రకటనపై కేరళ ప్రభుత్వం కఠిన హెచ్చరిక చేస్తూ స్కూళ్ళకు వెళ్ళే ఇతర విద్యార్థులను ఆపుచేసినా, బస్‌లు మొదలైనవాటిని ధ్వంసం చేసినా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవలసి వస్తుందని తెలిపింది.

పశ్చిమాసియా నుండి విదేశీ సేనలు వైదొలగడం అవసరం

లేకపోతే ప్రమాదం తప్పదని పత్రికా గోష్ఠిలో ప్రధాని నెహ్రూ హెచ్చరిక

ఇరాక్‌లోని నూతనప్రభుత్వానికి ప్రజల అండ దండలున్నాయని స్పష్టీకరణ

కలకత్తా, జూలై 27

లెబనాన్, జోర్డాన్‌ల నుండి విదేశీసైన్యాలు త్వరలోనే ఉపసంహరించుకోబడతాయనే ఆశాభావాన్ని నేడు ప్రధాని నెహ్రూ ఇక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ వెలిబుచ్చారు.

పశ్చిమాసియా వ్యవహారాల సుదీర్ఘ చరిత్రను గురించి అనేక కారణాలవలన తాను ప్రస్తావించవలసలేదని శ్రీ నెహ్రూ అన్నారు. "ఇప్పుడు మనం శాంతికోసం అన్వేషించుతున్నాం. ఈ సమయంలో శాంతికి విఘాతం కలిగేవిధంగా ఎవ్వరూ మాట్లాడరాదు" అని ఆయనన్నారు.

"స్థూలంగా మాట్లాడాలంటే; మన ఉద్దేశ్యాలు ప్రతిఒక్కరికీ తెలిసినవే. ఏదేశంలోనైనా విదేశీ సైన్యాలు వుండటంవలన మంచి జరుగుతుందని మనం భావించడం లేదు."

ఇరాక్ సమస్యను గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించి ఇలాఅన్నారు:

మనకు చేరిన సమాచారాన్ని బట్టి ఇరాక్‌లోని నేటి ప్రభుత్వానికి గట్టి పునాదులున్నాయనీ, దానికి సుస్థిరత ఏర్పడిందనీ, ప్రజల అండదండలు కలవనీ స్పష్టమవుతున్నది.

మధ్య ఆసియా దేశాల్లో పశ్చిమ రాజ్యాలపట్ల ఆసక్తికి ప్రధానమైన కారణం నూనె అని చెపుతారు. కాని అక్కడ ఏమి జరిగినా వారికి మూడ నరఫరా జరిగేవిషయంలో ఎలాంటి ఇబ్బంది వుండదని తెలుస్తోంది. ఇరాక్‌లో నేడు ఏర్పడిన కొత్త ప్రభుత్వం, ఇతరులుకూడా అదేవిషయాన్ని చెప్తుతున్నారు.

ఐరాస పోలీసుదళం పనికిరాదు

లెబనాన్, జోర్డాన్‌లకు ఐరాస పోలీసుదళాన్ని పంపించితే బాగుంటుందనే సూచనను గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావించి "ఐరాస ఎలాంటి పోలీసుదళాన్ని అక్కడికి పంపడం నా కిష్టంలేదు" అని అన్నారు.

భవిష్యత్తును గురించి నేనేమీ చెప్పలేను. కాని ప్రస్తుతమున్న పరిస్థితులలో అలాంటి పోలీసుదళం సహాయకారిగా వుండటానికి బదులు, తగాదాకే కారణం కావచ్చు. నిజంపడితే ఒకవేళంలోనో ఆ ప్రజల అభిమతానికి విరుద్ధంగా ఎవ్వరూ సైన్యాలను పంపరాదు.

ప్రధాని నెహ్రూ ఒక విలేఖరి అడిగిన మరొక ప్రశ్నకు జవాబు చెపుతూ "అరబ్ జాతీయతను ఇతర దేశాలవారు గుర్తించితీరాలన్నారు. గతంలో ఈ శక్తిని అవగాహన చేసుకోలేక అనేకసార్లు కొందరు విఫలమైన ఉదాహరణలువున్నాయి. కాని యిప్పుడు స్పష్టంగా, నగ్నముగా కనుపడుతున్న అరబ్ జాతీయతను గుర్తించక తప్పదుఅని శ్రీ నెహ్రూ వివరించారు.

భారతదేశం సైనిక దృక్పథాన్ని ఎన్నడూ అంగీకరించలేదని నెహ్రూ అన్నారు. బాగ్దాద్ కూటమిలాంటి సైనిక కూటాలకు భారతదేశం అసలే ఇష్టపడదన్నారు. ఇలాంటి ఒడంబడికలు రక్షణకు బదులు ఇబ్బందులకూ కారణభూతం కాగలవన్నారు. పశ్చిమాసియాలో నిజానికి ఈ బాగ్దాద్‌కూటమి శక్తివంతమైన అరబ్ జాతీయతకు వ్యతిరేకంగా వ్యవహరించినదనికూడా శ్రీ నెహ్రూ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

"ఈ అరబ్ జాతీయతనుగురించి ప్రత్యేకంగా చెప్పవలసిన విషయమేమీలేదు. అరబ్ దేశాలు గల ప్రాంతంలోనే ఈ అరబ్ జాతీయత నేడున్నది. ప్రతి ఒక్కచోట ఇలాంటి జాతీయభావం వుండేది. అందువలన అరబ్ జాతీయతలో ప్రత్యేకించి చెప్పుకోవలసిన విషయమేమీలేదు."

విదేశీ సైన్యాలు వైదొలగనిదే సమస్య పరిష్కారంకాదు

కొన్ని దేశాలు సహాయకరంగా వుండే వైఖరిని తీసుకొని పక్షంలో శిఖరాగ్ర సమావేశం జరిగినప్పటికీ నేటి పశ్చిమాసియాలోని సమస్య పరిష్కారం కాగలదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"పశ్చిమాసియాలో విదేశీ సైన్యాలు అలాగే వుంటే; సమస్య పరిష్కారం కాకపోవడ మటుంచి ప్రమాదం ఎప్పటికీ వుండే పరిస్థితి ఏర్పడుతుంది.

"ఒక్క విషయాన్ని మీరు గమనించాలి. అశేషంటే; మనం ప్రమాద పరిస్థితిని దాటిపోయామని అనుకోవడం పూర్తిగా పొరపాటు. పరిస్థితులలో తీవ్రత కొంత తగ్గిందనిమాత్రమే మనం అనుకోవచ్చు. అకస్మాత్తుగా యుద్ధం వస్తుందని మాత్రం అనుకోవడంలేదు. ఇది కొంత మెరుగనే చెప్పుకోవచ్చు. అయితే యుద్ధానికి అవసరమైన ఉద్రిక్తత, ఇతర పరిస్థితులు మాత్రం అలాగే వున్నాయి. అందువల్లనే ఏదో రకమైన ఉన్నత స్థాయిలో సమావేశం జరగాలని మనం కోరుతున్నాం."

తక్షణ చర్యలవసరం

ఉన్నత స్థాయిలో సమావేశం జరిగేదీ లేనిదీ మూడు నాలుగు రోజుల్లో తెలిసిపోతుందని శ్రీ నెహ్రూ అన్నారు.

ఆయనింకా ఇలా అన్నారు:

"శిఖరాగ్రసమావేశం విషయం అలా వుంచండి. చాల ప్రమాదానికి దారితీసే పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది. దీన్ని తక్షణమే పరిష్కరించవలసి వుంది. దానంతటదే పరిష్కారం కాగలదని మనం వదలిపెట్టరాదు. ఇందుకు సహాయపడటానికి ఒక సాధనంగానే మనమిప్పుడు శిఖరాగ్ర సమావేశాన్ని కోరుతున్నాము. కేవలం కొందరు కలుసుకొన్నంత మాత్రాన జరిగేదేమీవుండదు. సమావేశం కాబోయేవారి ఉద్దేశ్యాలపైనా, వారు చేయదలచిన పనిపైనా అంతా ఆధారపడి వుంటుంది.

ఆ తరువాత శ్రీ నెహ్రూ మరొక ప్రశ్నకు జవాబు చెపుతూ ఇలా అన్నారు:

శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి నేను అంగీకరించడమన్నది పెద్దసమస్యకాదు. నేనుశ్చేచ్ నూచనను ఆమోదించాను. ఇండియాకూడా సమావేశంలో పాల్గొనడం అవసరమని అంగుళ సంబంధించిన పక్షాలవారు భావిస్తే, ఇండియా తప్పక అంగీకరిస్తుంది. కాని ఇప్పుడున్న పరిస్థితి ఏమంటే; సమావేశాన్ని గురించి తుదినిర్ణయం ఇంకా ఏమీ జరుగలేదు. అది జరుగుతుందనే నేను వూహించుతున్నాను.

ఏ పరిస్థితులలో ఆహ్వానాలను పంపుతారో, ఏ యే సమస్యలు చర్చకువస్తాయో కూడా తెలియదు. నేటి సమస్య ముఖ్యమైనదనీ, అతి ముఖ్యమైనదనీ, మా సహాయం అవసరమైతే సహాయపడటానికి సంసిద్ధంగా వున్నామనీ మాత్రమే నేను వారికి సూచించాను.

ఆగస్టు మధ్యలో సమావేశం జరపడమంటే వ్యక్తిగతంగా తనకు అంత అనుకూలంకాదని శ్రీ నెహ్రూ అన్నారు. పార్లమెంటు సమావేశాల విషయమలావుంచినా, స్వాతంత్ర్యం వచ్చినతరువాత ఆగస్టు 15 వ తేదీన తాన్నెడూ భారతదేశం వెలుపల వుండలేదని ఆయనన్నారు. ఆరోజున విధిగా ఎర్రకోట బురుజుపై వుండటం తనకు మామూలు అన్నారు.

విలేఖరులు అడిగిన మరోప్రశ్నకు శ్రీ నెహ్రూ జవాబు చెపుతూ బాండుంగ్ దేశాల సమావేశం త్వరలో జరిగే అవకాశంలేదన్నారు.

కాని, ఆ సమావేశం ఎప్పుడో ఒకసారి జరుగుతుందనీ, దానికి ప్రత్యేక అవసరం గలదనీ ఆయనన్నారు.

సెప్టెంబరు ఆఖరులో టిబెట్‌కు వెడదామని ఇంతకుముందుచేసుకొన్న నిర్ణయాన్ని మార్చుకొన్నాననీ, ఆ ప్రయాణాన్ని వాయిదా వేస్తున్నాననీ శ్రీ నెహ్రూ తెలిపారు.

అయితే, టిబెట్ ప్రయాణం వాయిదాకూ, పశ్చిమాసియా పరిస్థితులకూ ఎలాంటిసంబంధం లేదన్నారు.

ఆఫ్రికాఖండంలో స్వాతంత్ర్యోద్యమం శ్రీ కృష్ణమీనన్ వివరణ

కలకత్తా, జూలై 27

ఆఫ్రికా ఖండంలో జీవిస్తున్న 20 కోట్ల మంది ప్రజలు త్వరలోనే దాసత్వ శృంఖలాలను ఛేదించుకొని, విముక్తులు కాగలరని రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

సాంఘిక వ్యవస్థను మార్చడానికి శ్రీకృపలానీ సూచన

న్యూఢిల్లీ, జూలై 27

దేశంలో ప్రస్తుత సాంఘిక వ్యవస్థను మార్చాలంటే జాతీయోద్యమం లాంటి శక్తివంతమైన ఉద్యమం ప్రారంభం కావాలని ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయనాయకుడు శ్రీ జె. బి. కృపాలనీ రాజఘాట్‌లోని గాంధీ స్మారకనిధి పరిశీలనాసంఘ సమావేశం ప్రారంభోత్సవం సందర్భంలో మాట్లాడుతూ అన్నారు.

హైద్రాబాద్‌వద్ద సంస్కృత కళాశాల స్థాపన

న్యూఢిల్లీ, జూలై 27

హైదరాబాద్ వద్దనున్న పాల్వాక్‌లో సంస్కృత విద్యాభ్యాసానికై కేంద్రకళాశాల ఒకటి నెలకొల్పబడుతుందని కేంద్ర సంస్కృత విద్యాసమితి నేడు ప్రకటించింది.

ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వ యంత్రాంగం

కేరళకమ్యూనిస్టు ప్రభుత్వంనియమించిన పరిపాలనాసంస్కరణకమిటీనివేదిక

తిరువనంతపురం, జూలై 28

గ్రామస్థాయినుండి పైవరకు గణనీయమైన పరిపాలనాధికారం కల్గిన ప్రజాస్వామిక సంస్థలుండటం అత్యవసరమని కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం నియమించిన పరిపాలనా సంస్కరణ కమిటీవారు తమ నివేదికలో తెలియజేశారు.

ప్రజాస్వామిక పద్ధతిలో అధికార వికేంద్రీకరణ, అధికారుల కార్యకలాపాల మధ్య అన్ని స్థాయిల్లోను సమన్వయం, ఉద్యోగులలో సామాజిక ప్రయోజనం, నైతికపటిమ, అధికారుల అనధికారుల మధ్య సక్రమసంబంధాలు, సర్దుబాట్లు, నిర్మాణకృషిలో ప్రజాస్వామ్య పద్ధతులకు ప్రోద్బలం - వీటిని ముఖ్యంగా ప్రవేశపెట్టాలని కమిటీవారు సూచించారు.

ఈవేళ పుదయం కమిటీ సిఫార్సుల సారాంశాన్ని ప్రభుత్వం పత్రికలకు విడుదల చేసింది.

ప్రభుత్వ పరిపాలనా యంత్రానికి గ్రామ పంచాయితీని మూల కేంద్రంగా చేసి అనేక అధికారాలను పంచాయితీకి దఖలు పరిచారు. భూమిశిస్తు వసూళ్లను గ్రామ రెవెన్యూ వ్యవస్థను పంచాయితీలో ఒకభాగంగా చేశారు.

ఒక లక్షా యాభై వేల మంది జనాభాగల ప్రాంతం ఒక తాలూకాగా ఉంటుంది. దీనికి తహశీల్దారు విధులు డెవలెప్‌మెంట్ ఆఫీసరు విధులు రెండు కలిపి నిర్వహించే ఉద్యోగి అధికారిగా ఉంటాడు. ప్రతీ తాలూకాకు ఒక తాలూకా కౌన్సిలు ఉంటుంది. దీనికి ఒక అనధికారి అధ్యక్షుడుగా ఉంటాడు. ఫిర్కా పరిపాలనా యంత్రాంగాన్ని రద్దుచేస్తారు.

మహిళా సభ్యులను పంచాయితీకి, తాలూకా కౌన్సిల్‌కుకూడా కోఆప్ట్ చేసుకోవాలి.

జిల్లా కౌన్సిల్

జిల్లాస్థాయిలోకూడా ఒకకౌన్సిల్ ఉంటుంది. ఇందులో అందరు కౌన్సిల్ సభ్యులు ఎక్స్‌ఆఫీషియో సభ్యులుగా ఉంటారు. పంచాయితీలు, మున్సిపాలిటీలనుండికూడా కొంతమంది ప్రతినిధులుంటారు. ఈ కౌన్సిల్‌కు ఆర్థిక, పరిపాలనాధికారాలు రెండూ ఉంటాయి. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ఈ కౌన్సిల్ జిల్లాకు లోను, పంచాయితీల్లోనూ జరిగేపనిని సమన్వయపరచి, పర్యవేక్షణ చేస్తుంది.

ప్రతీ శాఖ ప్రధాన స్థానంలోను సెక్రటేరియట్‌లోను, కలెక్టరు కార్యాలయంలోను నిర్మాణం, పనిపద్ధతులు గురించి నిర్ణయించడానికి ఒక్కొక్క కమిటీ ఉంటుంది.

పని విధానాలను రూపొందించటం నిధులు నిబంధనలు తయారు చేయడం, ఆర్థికాధికారం, చట్టాలకు సంబంధించినపని, సాధారణ ఆదేశాలు పని అంచనాలు మొదలైనవాటికి సెక్రటేరియట్ పని నిర్వహణ పరిమితమై ఉంటుంది.

మొత్తం సెక్రటేరియట్‌లో శాఖలు మాత్రమే ఉండేటట్టు ప్రభుత్వశాఖలు ఒకొక్కదానిలో తీసుకురాతలసిన సంస్కరణల వివరాలను కమిటీ ప్రభుత్వానికి త్వరలో నివేదించుతుందని తెలుస్తోంది. గత రెండు మూడు రోజులుగా కమిటీ ఇక్కడ సమావేశమై వీటిగురించి పరిశీలన జరిపింది.

పంచాయితీలకు దఖలుపరిచే అధికారం గురించి నివేదికలో ఇంకా ఈ వివరాలున్నాయి.

పంచాయితీల విధులు మూడు కరాలుగా ఉంటాయి. పంచాయితీకి సర్వాధికారాలుంటే, పనులు, ప్రభుత్వం తరఫున ఏజంటుగా నిర్వహించే పనులు, సలహాలు మాత్రమే యిచ్చే పనులుగా విభజిస్తారు.

1957 ఆగస్టు 15 వ తేదీన కేరళ ప్రభుత్వం ఈ పరిపాలనాసంస్కరణల కమిటీని నియమించింది. ఇందులో ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ (అధ్యక్షుడు) విద్యామంత్రి జోసెఫ్ ముండస్సేరి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.వి.ఎస్.రాఘవాచారి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ డైరెక్టరు శ్రీ ఎ. కె. ఎస్. మీనన్ న్యూఢిల్లీ, ఇకనామిక్ రివ్యూ మాజీ సంపాదకుడు శ్రీ హెచ్. డి. మాళవీయా (న్యూఢిల్లీ), తిరుకొచ్చి మాజీ మంత్రిపి.ఎస్.నటరాజపిళ్లై, తిరుకొచ్చి ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. పరమేశ్వరన్ పిళ్లే సభ్యులు; శ్రీ కె. ఎస్. మీనన్ కార్యదర్శిగా ఉన్నారు.

ఆంగ్లో-అమెరికన్ సైనిక జోక్యానికి లండన్ సభ నిరసన

లండన్, జూలై 27

"పశ్చిమాసియా జోలికి పోకండి" అంటూ నినాదాలిస్తూ వేలమంది ప్రజలు ఈ వేళ లండన్‌లోని ట్రఫాల్గర్ స్క్వేర్‌లో బహిరంగ సభ జరిపారు.

బహిరంగసభను వలస స్వాతంత్ర్యోద్యమసంఘంవారు ఏర్పాటుచేశారు. అరబ్ విద్యార్థులు, కార్మికసంఘాలు జిల్లా లేబరుపార్టీ ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి.

"చమురు లాభాలకోసం యుద్ధం తెచ్చిపెట్టకండి". "శాంతి కావాలని ఇంగ్లండు కోరుతోంది" అంటూ కూడా నినాదాలిచ్చారు.

లేబరుపార్టీకిచెందిన అయిదుగురు పార్లమెంటుసభ్యులు ఈ సభలో ప్రసంగించారు.

లెబనాన్ జోర్డాన్‌లలో సైనిక జోక్యాన్ని తీవ్రంగా నిరసిస్తూ తీర్మానించారు. తక్షణం శిఖరాగ్ర సమావేశం జరపాలని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

ఇరాక్‌పై దాడికి లండన్‌లో పథకాలు

బాగ్దాద్ కూటమి మంతనాలపై మాస్కో రేడియో హెచ్చరిక

లండన్, జూలై 27

ప్రస్తుతం లండన్‌లో జరుగుతున్న బాగ్దాద్ కూటమి కౌన్సిల్ సమావేశంలో ఇరాక్‌పై దాడికి పథకాలు తయారు చేయబోతున్నారని మాస్కోరేడియో నేడు ప్రకటించింది.

ఈ కౌన్సిల్ సమావేశం డల్లెస్ సారథ్యంలో జరుగబోతున్నదన్న విషయం గమనార్హం. అదీకాక, ఇరాక్‌పై దాడికిగల అవకాశాలను గురించి ఆంగ్లో - అమెరికన్ పత్రికలు ఇంకా తలపోస్తూనేవున్నవన్న సంగతికూడా గుర్తుంచుకోవాలి.

అందుచేత లండన్‌లో జరిగే బాగ్దాద్‌కూటమి కౌన్సిల్ సమావేశం ఇరాక్‌పై దాడికి పథకాలు తయారు చేయటానికి వుద్దేశించబడినదని చెప్పవచ్చునని మాస్కో రేడియో వ్యాఖ్యానించింది.

ఇరాకీ ప్రభుత్వాన్ని గుర్తించటానికిప్రాతికూల్యం

కొత్త ఇరాకీ ప్రభుత్వాన్ని ప్రస్తుతానికిగుర్తించరాదని బాగ్దాద్‌కూటమి రాజ్యాలవారు నిర్ణయించే అవకాశం కలదని రాయిటర్ వార్తాసంస్థ విలేఖరి వ్రాస్తున్నాడు.

లండన్‌లో జరుగుతున్న బాగ్దాద్ కూటమి కౌన్సిల్ సమావేశంలో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, పాక్ ప్రధాని ఫిరోజ్ ఖాన్ నూన్, టర్కీ ప్రధాని అద్నాన్ మెండెరెస్, పర్షియా ప్రధాని మనుచార్ ఎక్బాల్, ఈ నాలుగుదేశాల విదేశాంగ మంత్రులు పాల్గొంటున్నారు. అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ పరిశీలకుని హోదాలో యీ సమావేశంలో పాల్గొంటున్నారు. ఈ సమావేశం అతిరహస్యంగా జరుగుతున్నది. ఈ సమావేశానికి బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ అధ్యక్షత వహిస్తున్నారు.

ఇరాకీ ప్రభుత్వాన్ని గుర్తించే విషయమూ, బాగ్దాద్ కూటమిలో అమెరికా చేరేవిషయమూ ఈ సమావేశంలో చర్చిస్తారు.

ఇరాక్ ప్రభుత్వాన్ని, గుర్తించరాదని పర్షియా, టర్కీ, పాకిస్తాన్ దేశాలు గట్టిగా వాదిస్తున్నాయి.

బాగ్దాద్ కూటమిలో చేరటానికి అమెరికా యింకా తటపటాయిస్తూనే వున్నట్లు తెలుస్తోంది. ఇంతవరకు అమెరికా బాగ్దాద్ కూటమిలో పూర్తిగా చేరలేదన్న సంగతి పాఠకులకు విదితమే.

'ఇరాక్‌ను ఇప్పట్లో గుర్తించరాదు' అడినోవర్, డల్లెస్‌ల ఏకాభిప్రాయం

బాన్, జూలై 27

కొత్తఇరాక్ ప్రభుత్వాన్ని ప్రస్తుతానికి గుర్తించరాదని పశ్చిమజర్మనీ ఛాన్సలర్ అడినోవర్, అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ లిద్దరూ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

లండన్‌లో జరుగుతున్న బాగ్దాద్ కూటమి కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం యూరప్ ఖండానికి వచ్చిన డల్లెస్ నిన్న బాన్‌లో పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ అడినోవర్‌తో మంతనాలు సాగించాడు.

బ్రిటిషు సేనలపట్ల జోర్డాన్ సైన్యంలో ప్రాతికూల్యం

విదేశ సైనికులకు, ప్రజలకు మధ్య ఉద్రిక్తవాతావరణం

లీరుట్, జూలై 27

జోర్డాన్ సైన్యంలోని ఒక వర్గం బ్రిటిషు సైనిక బలాల రాకను వ్యతిరేకిస్తున్నదని అమ్మాన్ నుంచి ఇక్కడకు చేరిన ప్రయాణీకులు చెప్తున్నారు.

అమ్మాన్ నగరంలో బ్రిటిషు సైనికుల పహారాను జోర్డాన్ సైనికులు వ్యతిరేకించారనీ, బ్రిటిషు సైనికులు కనుక అమ్మాన్ నగర వీధులలో కన్పిస్తే కాల్చి చంపుతామని జోర్డాన్ సైనికులు బెదిరించారనీ, అందుచేత బ్రిటిషు సైనికులు బారాకానలనుంచి బయటకు రావటంలేదనీ ప్రయాణీకులు అంటున్నారు.

జోర్డాన్ సైనికాధికారులలోని బెటాయిన్, సిర్కాసిన్ తెగలకు చెందినవారు హుస్సేన్ రాజుకు అండగా నిలిచారనీ, కాగా పాలస్తీనాకు చెందిన సైనికోద్యోగులు మాత్రం బ్రిటిషు సైనికుల రాకను గట్టిగా వ్యతిరేకిస్తున్నారనీ తెలుస్తోంది.

బ్రిటిషు సైన్యాలు జోర్డాన్‌లో ప్రవేశించినందుకు ప్రజలు మండిపోతున్నారనీ, ప్రజలకుసైనికులకు మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్నదనీ తెలుస్తోంది.

"మమ్మల్ను రక్షించటంకోసం

ఓమన్‌లో నలుగురు బ్రిటిషు సైనికాధికారుల మరణం

కైరో, జూలై 27

ఉత్తర ఓమన్‌లోని నిజ్వా సమీపంలో జరిగిన పోరాటంలో ముగ్గురు బ్రిటిష్ సైనికాధికారులు మరణించారని నేడిక్కడ ఓమన్ సమాచార కార్యాలయంవారు ప్రకటించారు.

వాషింగ్టన్, జూలై 27

పసిఫిక్ మహాసముద్రంలో అనివెటాక్ దీవిలో అమెరికావారు గత రాత్రి మరొక అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపారు. ఏప్రిల్ 28 వ తేదీ నుండి ఇప్పటికి ఈ దీవిలో అమెరికావారు 14 అణ్వస్త్ర పరీక్షలను జరిపారు.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన
అధిక శ్రావణమాసం
శుద్ధ చతుర్దశి రా॥ 9-50
పూర్వాషాఢ మ॥ 3-14

విశాలాంధ్ర

మంగళవారం 29-7-58
శకమాన శ్రావణం 7-1880

సింగరేణి బొగ్గు గనులు

భారత దేశంలోని పెద్ద బొగ్గు గనుల్లో కొత్తగూడెం పద్దగల సింగరేణి కాలరీస్ ఒకటి. దక్షిణాది కంతకూ బొగ్గు సరఫరాచేసే కేంద్రం ఇదొక్కటే. ఇక్కడ మొత్తం 15400 మంది కార్మికులు పని చేస్తున్నారు. ప్రస్తుతం ఏడాదికి యిరవై లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతున్నది. దీన్ని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తయ్యేనాటికి 30 లక్షల టన్నులదాకా పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పెట్టుబడిలో హెచ్చు వాటాలిచ్చి గనులను విస్తరించే అధికారం యాజమాన్యానికి తనకు దఖలు పరిస్తే, అవసరమైన ఆర్థిక సహాయం కూడా చేస్తానన్నది.

సింగరేణి గనుల్లో ఇప్పుడు ప్రయివేటు వ్యక్తులకు కొన్న వాటాలున్నప్పటికీ, హెచ్చు వాటాలు, సర్వాధికారమూ ఆంధ్ర ప్రభుత్వానిదే.

భీహారులోనూ, బెంగాల్లోనూ పూర్తిగా ప్రయివేటు యాజమాన్యంలో ఉన్న బొగ్గు గనులకు బేమరతుగా కోట్లాది రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఒక రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యాన నడుస్తున్న గనులకు సహాయ పడటంలో ఇట్టి మరుగు విధించడం ఆంధ్రదేశానికి ఆశ్చర్యం కల్గించింది.

అందుకనే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, ప్రజాసంస్థలు, కార్మికులు. పార్లమెంటులోని ప్రజా ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వానికి తీవ్రమైన అసమ్మతి తెలిపారు

తగ్గిలితంగా, కేంద్రం తన మరతుల్ని మానుకొన్నట్లు మొన్న కొత్తగూడెంలో, కేంద్ర గనుల మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ తెలియజేశారు. సంతోషం

కాగా, ఇక అధికోత్పత్తికి అవసరమైన యంత్ర సామగ్రిని తెప్పించడంలోనూ, కార్మికులకు తగుసదుపాయాలు కల్గించి ఉత్పాదక శక్తిని పెంపొందించడంలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు ప్రయత్నాలను చేయనలసివుంటుంది.

అక్కడ సత్రంపూర్ ఏరియాలో ఇళ్ళకొరత హెచ్చుగా వుండి కార్మికులు యిబ్బంది పడుతున్నారు. కొంతకాలంగా కార్మికసంఘం ఆందోళన చేస్తున్నది.

అలాగే కార్మికులకు తర్ఫీదు వ్యవస్థకోసం సెలక్షన్ ట్రేనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ను, కొత్తగూడెంలో భవనాలుదొరకలేదనే కారణంతో, గుంటత్తిరంనుంచీ సికింద్రాబాద్‌లో నడుపుతున్నారు శిక్షణకోసం సికింద్రాబాద్ వెళ్ళాలంటే కార్మికులు వ్యయ ప్రయాసలకు లోనుకావలసి వస్తున్నది. కనుక బిల్డింగులు కట్టించి, దీన్ని కొత్తగూడెం మార్చాలని కార్మికుల కోరిక.

ఈ విషయం కేంద్రమంత్రి శ్రీ స్వర్ణ సింగ్ దృష్టికి తేగా, "శిక్షణపొందేటప్పుడు ఎలాగూ పనిమానుకోవలసిందే గదా! ఎక్కడుంటే ఏంపోయిందని" జవాబిచ్చినట్లు తెలుస్తోంది. అది సరిగాదని మా అభిప్రాయం. స్వంతఊళ్ళోవుండి శిక్షణపొందేదానికన్నీ, ఇల్లు - వాకిలి వదలి పరాయిచోటుకు పోయేదానికన్నీ చాలా వ్యత్యాసముంది. ఇంకో చోటకు పోవాలంటే కార్మికులకు కొన్ని అసౌకర్యాలు, ఇబ్బందులు తప్పవు. ఏటా కొంతమందికి ఇటువంటి యిబ్బంది కలగించే కంటేతగిన బిల్డింగులుకట్టి కొత్తగూడెంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పరచడం మంచిది; కనుక ప్రభుత్వం జాగు చేయక, దాన్ని కొత్తగూడెం మార్చ దానికి తక్షణం తగుచర్యలు తీసుకొంటుందనికూడా ఆశిస్తున్నాం.

కేరళలో సీతారాం మిల్లు తగాదా పరిష్కారం

తిరువేంద్రం, జూలై 27

సీతారాం మిల్లు కార్మిక తగాదాను, ఆ మిల్లులకు సంబంధించిన వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులను కేరళ కార్మిక మంత్రి నేడు సమావేశపరిచి పరిష్కరించారు. తగాదా పరిష్కార మయిందని నేడు అధికార ప్రకటన వెలువడింది.

ఈతగాదా సందర్భంలోనే కేరళ కాంగ్రెసుపార్టీ, తన నాయకత్వం కిందనున్న కార్మిక సంఘం ద్వారా తిరుచూర్‌లో రెండు మూడులుగా సత్యాగ్రహం జరుపుతూ వచ్చింది. లేబర్ కాంగ్రెస్ అధ్యక్షుడూ మాజీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి పనంపల్లి గోవిందమీనన్ నేటి సమావేశంలో తమ కార్మికసంఘంతరఫున స్వయంగా పాల్గొన్నారు.

ఒక శాఖనుండి మరొకశాఖకు బదిలీఅయిన అయిదుగురు కార్మికులను ఆగస్టు 15 వరకు మునుపటి శాఖలోనే ఉంచాలనేది నేటి పరిష్కారంలో ఒక అంశం. సత్యాగ్రహం సందర్భంలో బర్తరఫ్ అయినవారికందరికీ తిరిగి తమ తమ ఉద్యోగాలు యిప్పించారు. కేసులు ఎత్తివేశారు.

సత్యాగ్రహాన్ని విరమించుకోడానికి సీతారాం లేబరు కాంగ్రెసు ఒప్పుకుందని నేటి అధికార ప్రకటనలో తెలిపారు.

ఉత్తరప్రదేశ్ సోషలిస్టు పార్టీ సభ్యత్వం

నానాటికి పడిపోతున్నట్లు వార్తలు

లక్నో, జూలై 24

ఉత్తరప్రదేశ్ సోషలిస్టు పార్టీ సభ్యత్వం నానాటికి తగ్గిపోతున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

రాష్ట్ర సోషలిస్టుపార్టీ సభ్యత్వం మొదట్లో ఒక లక్ష వరకు వుంది. ఆ మధ్యనటి సంవత్సరం ఈ సభ్యత్వం 60 వేలకు దిగజారింది ఈ సంవత్సరం (పార్టీ ఏర్పడి 3 సంవత్సరాలైంది) రాష్ట్ర పార్టీ సభ్యత్వసంఖ్య 29 వేలకు పడిపోయింది.

నాలుగాలుగా పార్టీలో తీవ్ర విభేదాలు పొడసూపుతున్నాయి. ఫలితంగా పార్టీ నిర్మాణకార్యక్రమానికన్నా, గట్టిగా పనిచేసే అనేకమంది కార్యకర్తలే ఒకరిపై నొకరు గిల్లికజ్జాలకు దిగారు. రాష్ట్ర ఆహార పరిస్థితిపై రెండు జిల్లాల్లో సత్యాగ్రహోద్యమాన్ని నడపాలని రాష్ట్ర సోషలిస్టుపార్టీ కార్యవర్గం ఒకవేళ రోజుల క్రితమే నిర్ణయించింది కాని యింతవరకు ఈ రెండు జిల్లాలలోనూ ఒక్క జిల్లాలో సత్యాగ్రహానికి యింకా సన్నాహాలు జరుగుతూనే వున్నాయి. మరో జిల్లాలో మాత్రం అసలు కదలికే లేదని తెలుస్తోంది. (ఎ.పి.ఏ)

క్విలన్ కాల్పుల వివరం

పోలీసు అధికారులు తలదాచుకొన్న ఫ్యాక్టరీషెడ్‌కు నిప్పంటించే యత్నం

చందనతోపేలో ఆర్.ఎస్.పి. నాయకులు స్వయంగా నడిపించిన దౌర్జన్యకాండ

['విశాలాంధ్ర' విలేఖరి]

తిరువనంతపురం, జూలై 27

క్విలన్ సమీపంలోని చందనతోపేలో నిన్న సాయంత్రం జరిగిన కాల్పుల వివరాలు ఈవిధంగా తెలుస్తున్నాయి.

చందనతోపేలోని హిందుస్థాన్ లీడిపప్పు ఫ్యాక్టరీలో రిలయ్యన్సరీ సోషలిస్టుపార్టీకి చెందిన కార్మికులు పదమూడు రోజులనుండి ఒక కార్మికుని తొలగింపు సందర్భంలో ఆందోళన చేస్తున్నారు. నిరాహారదీక్షకూడ కొనసాగిస్తున్నారు. జూలై 25వ తేదీన ఈ కార్మికులు ఫ్యాక్టరీ మేనేజరును, యజమానిని, పలిచిన లీడిపప్పును ఫ్యాక్టరీనుంచి లారీతో తీసుకొని పోకుండా ప్రయత్నించారనే పాటతో కొట్టారు.

తళఘటనపై ఆరోజునే ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ కార్మికులు ఇటువంటి అభ్యంతరకర ప్రవర్తనకు దిగడం శోచనీయమనీ, ఇటువంటి చర్యలకు కార్మికులు వెంటనే స్వస్తి చెబుతారని ప్రభుత్వం ఆశిస్తోందనీ స్పష్టం చేసింది.

కాని నిన్నమూడా కార్మికులు ఫ్యాక్టరీ గేటుకు లారీని తీసుకు పోకుండా అభ్యంతర పెట్టారు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో సుమారు రెండువేలమంది వివిధ చోట్లనుండి వచ్చి ఫ్యాక్టరీ యెదుట చేరి లారీని తీసుకుపోకుండా పికెటింగ్ చేశారు ఈ వార్త అందగానే డి వై ఎస్ పి శ్రీ మాధవన్ నాయర్, సబిన్‌స్పెక్టర్ కరుణాకరన్ నాయర్ ఆధ్వర్యాన పోలీసులు అక్కడకు వెళ్ళారు. పికెటింగ్ మానివేసి లారీని పోనివ్వవలసిందిగా డి ఎస్ పి కార్మికులకు విజ్ఞప్తి చేశాడు. కాని ఫలం లేకపోయింది. అందుపై పోలీసులు అక్కడున్న ఇద్దరు ఆర్. ఎస్. పి నాయకులలో ఒకరిని అరెస్టు చేశారు. అంతట రెండవ నాయకుడు మెగ్రో ఫోన్‌లో నిరాహారాలు యిస్తూ, నాయకులను అరెస్టును ఏమైనాసరే ఎదిరిస్తామనీ అన్నాడు. లారీని వెళ్ళనీయలేదు.

జనం పోలీసులమీదపడి కొట్టడం మొదలు పెట్టారు. రాళ్లు రువ్వడం మొదలుపెట్టారు కేరళ కౌముదిపత్రిక వార్త ప్రకారం ప్రజలు కొట్టినందున ఇద్దరు పోలీసులు స్పృహతప్పి పడిపోయారు ఒక సబిన్‌స్పెక్టర్‌కు రాళ్ళ దెబ్బలవల్ల బాగా గాయాలు తగిలి పడిపోయాడు. అతనిని ఒక మోటారువాన్‌లో సమీపంలోవున్న ఇంజనీరింగ్ కళాశాలకు తీసుకునివెళ్ళారు పోలీసులు ఎంతచెప్పినా జనం రాళ్ళురువ్వటం, మానలేదు. చెదరిపోలేదు అంత పోలీసులు లాఠీఛార్జి చేశారు. బాష్పవాయువుకూడా ప్రయోగించారు.

కాని అప్పటికే ఏమీ లాభంలేక రాళ్ళవర్షంనుండి తప్పించుకోడానికి పోలీసులు ఫ్యాక్టరీ ఆవరణలోకి తప్పుకున్నారు. కాని కార్మికులు ఒక గేటును బిరగకొట్టి లోపలికి జొరబడి పోలీసులవైకి వచ్చిపడ్డారు. కార్మికులు ఫ్యాక్టరీలో డి. వై. ఎస్. పి. తదితరులున్న ఒక షెడ్డుకు నిప్పంటించడానికికూడా చూశారు కాని లాభంలేకపోయింది.

దీనితో పరిస్థితులు చేయిదాటిపోయే ప్రమాదం ఏర్పడింది. ఆ పరిస్థితులలో పోలీసులు 11 రౌండ్లు కాల్చారు. అందులో ఏడుగురిలోకి కాల్చారు గుళ్ళు తగిలిన ఇద్దరు కార్మికులు అక్కడే చనిపోయారు. మరి ఆరుగురికి గాయాలు తగిలాయి. గాయపడినవారినితరువాత తిరువనంతపురం తీసుకొనివచ్చారు. మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో చేర్పించారు. గాయపడిన కలిత్తిమంది పోలీసులలో క్విలన్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్ రామకృష్ణపిళ్ళై, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశీరయ్య, రిజర్వు సబిన్‌స్పెక్టర్ నాయుడు, క్విలన్ రూరు సబ్‌ఇన్‌స్పెక్టర్ నాయర్, హెడ్ కానిస్టేబిల్ జార్జి, కార్మికులు విసిరిన రాళ్ళ వలన గాయపడ్డారు. ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ రాళ్ళదెబ్బలు తిని పడిపోయినట్టుకూడా తెలుస్తోంది. గాయపడిన పోలీసులలో 30 మంది ఇక్కడ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు.

కాల్పులు జరిగిన అనంతరం పత్రికా విలేఖరులు ఈ సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్ళిచూస్తే అతంతా ఒక యుద్ధరంగంగా కన్పించింది. ఎక్కడచూసినా రాళ్ళు, కర్రలు కన్పించాయి.

ఈ కాల్పులపై బహిరంగ విచారణ జరిపిస్తామని ప్రభుత్వం వెంటనే ప్రకటన చేసింది. ఆర్. ఎస్. పి. నాయకుల ప్రత్యక్ష నాయకత్వం క్రింద కార్మికులు అన్ని హద్దులు దాటిపోయి దౌర్జన్యచర్యలకు దిగారనీ, పోలీసులను చుట్టుముట్టి వారిపై దాడి చేశారనీ పత్రికలకు స్పష్టమౌతూంది.

ప్రభుత్వ ప్రతిపక్ష పత్రికలలో పడిన వార్తల ప్రకారం కార్మికులు చేసిన దౌర్జన్యం హద్దులు మీరిపోయి పరిస్థితులు అదుపు చేయాలనే దాటిపోతున్నప్పుడు మాత్రమే పోలీసులు కాల్పులు జరిపారని తేటతెల్లమౌతున్నది.

తిరువనంతపురంనుండి వెలువడే ఆర్. ఎస్. పి. అనధికార పత్రిక 'కామదు' పోలీసు లాఠీఛార్జీ, కాల్పులకాయ ప్రయోగాలు జరిపిన తరువాతకూడా కార్మికులు చెదరిపోవడానికి నిరాకరించారనీ అప్పుడికి గత్యంతరం లేక పోలీసులు కాల్పులు జరిపారనీ ప్రకటించింది. కాంగ్రెసును అభిమానించే ప్రముఖ దిన పత్రిక మనోరమ (కొట్టాయం) "గాళ్ళ వర్షం ముంచెత్తుతూ పరిస్థితి స్వాధీనం తప్పిపోతున్నప్పుడు పోలీసులు కాల్పులు జరిపారు. అందులో ఇద్దరు చనిపోయారు. పెక్కుమంది గాయపడ్డారు. శాంతియుతంగా చెదరిపోవలసిందని డి. వై. ఎస్ పి., సబిన్‌స్పెక్టరు కార్మిక నాయకులతో సంభాషించుతూండగా ఈ రాళ్ళు పెట్టి కొట్టడం మొదలుపెట్టారు ఫలితంగా ఈయిద్దరు ఉద్యోగులుకూడా గాయపడ్డారు. కాల్పుల విషయంచూస్తే అక్కడి కార్మిక నాయకులు కాలాలని ఇటువంటి పరిస్థితిని తెచ్చిపెట్టినట్లు చెప్పబడుతూంది" అని ప్రకటించింది.

క్విలన్‌నుండి వెలువడే స్వతంత్ర దినపత్రిక "మళయాళ రాజ్యం" యిలా ప్రకటించింది: "ఈ కాల్పులు జరిగిన స్థలాన్ని చూస్తే అక్కడ చాలా రాళ్ళు కన్పించాయి. రోడ్డు ప్రక్కల, ఫ్యాక్టరీవద్ద రక్తం కారింది. పోలీసువాన్ కిటికీ అద్దాలు బద్దలై పోయినవి. నల్లకంకరరాళ్ళను ప్రక్కనవున్న రైలు కాలువనుండి తీసుకొనివచ్చారు. అంతక్రితంరాత్రి నుండి కార్మికనాయకులు ఈ సంఘర్షణకు తగు సన్నాహాలు చేస్తున్నారని తెలియవచ్చింది."

దక్షిణభారత లీడిపప్పు ఉత్పత్తిదారులసంఘంవారుఒక ప్రకటన చేస్తూ ట్రేడ్ యూనియన్ కార్యకలాపాల పేరుతో ఆర్. ఎస్. పి. నాయకులు సూరాడాగిరిని, హింసాకాండనురెచ్చగొట్టారనీ ప్రకటించింది. పారిశ్రామిక రంగంలో అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయనీ, ప్రాణాలకు ఆస్తులకు రక్షణలేని పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. 25 వ తేదీన ఈఫ్యాక్టరీ యజమానిని, మేనేజరును ఆర్ ఎస్.పి. నాయకులు తీవ్రంగా కొట్టారనీ, యజమానుల ఇళ్ళ వద్దకు వెళిగించిన కాగడాలతో, ఆయుధాలతో ఊరేగింపులు జరపడం పరిపాటయిందనీ తెలిపారు. ఈదౌర్జన్యపూరిత చర్యల వెనుక ఇతర కార్మిక సంఘాలను తుడిచిపెట్టాలనే ఆర్. ఎస్. పి. ఉద్దేశ్యం కలదనీ తెలియజేశారు. ప్రభుత్వం ఈదౌర్జన్యకాండను వెంటనే అరికట్టాలనీ యజమానులు ధన ప్రాణాలకు తగు రక్షణ యివ్వాలనీ కోరారు. ప్రభుత్వం కనుక తగు చర్యలు తీసుకోకపోతే పారిశ్రామిక యజమానులు తమ ఫ్యాక్టరీలను మూసివేసుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

న్యూఢిల్లీ, జూలై 27

చేతిపనుల ద్వారా తాలూకాలో సరుకుల ఉత్పత్తికి, వీటిమార్కెటింగ్ పాకార్యాలకు సంబంధించిన పథకాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు నేడొక అధికార ప్రకటన వెలువడింది.

ఈ పథకాలకు కేంద్రప్రభుత్వం కొంత ఆర్థికసహాయం చేసిందికూడా.

పంజాబ్ ప్రభుత్వం లంచగొండితనం

వ్యతిరేకించేందుకు యత్నాలు

చండీఘర్, జూలై 27

పంజాబ్ ప్రభుత్వంలోని లంచగొండితనానికి వ్యతిరేకంగా విస్తృత ఉద్యమాన్ని సాగించేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రజాతంత్ర పక్షాలు ముందుకొస్తున్నాయని వార్తలు తెలుపుతున్నాయి.

ఈ విషయమై వివిధ పార్టీలకు చెందినవారు జూలై 26 వ తేదీన జలంధర్‌లో సమావేశమైచర్చించారు. ఈ సదస్సులో పంజాబ్ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ హరికృష్ణసింగ్ సూర్జీత్ రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లహరీబాలీ పంజాబ్ కిసాన్ సభ అధ్యక్షుడు శ్రీ దలీప్‌సింగ్, ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామకర్మ, ప్రతిపక్ష శాసనసభ్యులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

లంచగొండితనాన్ని రూపుమాపేందుకు అన్ని పార్టీలతో కలసిన శాసనసభా కమిటీని ఏర్పరిచేందుకు రాష్ట్ర "లంచగొండి నిర్మూలన చట్టం"లో ఒక సవరణ చేయాలని ఈ సదస్సు తీర్మానించింది. అలాగే ప్రతిజిల్లాలోను అన్ని పార్టీలతో కూడుకున్న "లంచగొండితనం నిర్మూలన సంఘాల"ను నెలకొల్పాలని మరో తీర్మానంలో నిర్ణయించారు.

కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి

తిరువనంతపురం, జూలై 27

కేరళలో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనల స్వభావాన్ని గుర్తించి ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడంలో చొరవతీసుకోవాలని కేరళ రాష్ట్ర కమ్యూనిస్టుకమిటీ క్రింది కమిటీలను ఆదేశించింది.

ప్రజలు, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ఇతరులు ఎంతకష్టనష్టాలకైనా వారికులలో పడకుండా ఆందోళనకారులను ప్రజల నుండి వేరుచేసి రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని విజ్ఞప్తిచేసింది.

హింసాచర్యలకు ప్రతిరేకంగాను, హింసాచర్యలను ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ బలపరచే వారికి వ్యతిరేకంగాను ప్రభుత్వం తీసుకొనే చర్యలన్నింటిని బలపరుస్తామని రాష్ట్ర కమిటీ తెలియజేసింది.

రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ శాసన సభ కమ్యూనిస్టుపార్టీల సంయుక్త సమావేశం అనంతరం జారీచేసిన ఈ ప్రకటనలో క్విలన్‌లో పోలీసులు గత్యంతరంలేని పరిస్థితుల్లో మైనప్పటికీ, కాల్పులు కాల్చవలసివచ్చినందుకు విచారం వెలిబుచ్చారు.

అయితే ఇది యాదృచ్ఛికంగా జరిగిన ఘటన కాదని విద్యార్థులను, కార్మికులను రెచ్చగొట్టి కల్లోలం కల్గించడానికి రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న ప్రయత్నంలో ఒక భాగమని తెలియజేశారు. ఉద్రిక్తత తగ్గించడానికిబదులు కేరళ రాష్ట్ర కాంగ్రెసు అల్లరులకు మరింత ప్రోత్సహం యిచ్చే విధానాన్నే అవలంబించటం నివారణకాదని తెలియజేశారు

కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ విజ్ఞప్తి

తిరువనంతపురం, జూలై 27

కేరళలో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనల స్వభావాన్ని గుర్తించి ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడంలో చొరవతీసుకోవాలని కేరళ రాష్ట్ర కమ్యూనిస్టుకమిటీ క్రింది కమిటీలను ఆదేశించింది.

ప్రజలు, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ఇతరులు ఎంతకష్టనష్టాలకైనా వారికులలో పడకుండా ఆందోళనకారులను ప్రజల నుండి వేరుచేసి రాష్ట్రంలో శాంతిని నెలకొల్పాలని విజ్ఞప్తిచేసింది.

హింసాచర్యలకు ప్రతిరేకంగాను, హింసాచర్యలను ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ బలపరచే వారికి వ్యతిరేకంగాను ప్రభుత్వం తీసుకొనే చర్యలన్నింటిని బలపరుస్తామని రాష్ట్ర కమిటీ తెలియజేసింది.

రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ శాసన సభ కమ్యూనిస్టుపార్టీల సంయుక్త సమావేశం అనంతరం జారీచేసిన ఈ ప్రకటనలో క్విలన్‌లో పోలీసులు గత్యంతరంలేని పరిస్థితుల్లో మైనప్పటికీ, కాల్పులు కాల్చవలసివచ్చినందుకు విచారం వెలిబుచ్చారు.

అయితే ఇది యాదృచ్ఛికంగా జరిగిన ఘటన కాదని విద్యార్థులను, కార్మికులను రెచ్చగొట్టి కల్లోలం కల్గించడానికి రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న ప్రయత్నంలో ఒక భాగమని తెలియజేశారు. ఉద్రిక్తత తగ్గించడానికిబదులు కేరళ రాష్ట్ర కాంగ్రెసు అల్లరులకు మరింత ప్రోత్సహం యిచ్చే విధానాన్నే అవలంబించటం నివారణకాదని తెలియజేశారు

సంగల్ ఫ్యాక్టరీ ప్రాంతంలో నిర్వాసితుల ఆందోళన

సమస్యను త్వరగా పరిష్కరించాలని కేంద్రానికి విజ్ఞప్తి

కండీషర్, జూలై 24

సంగల్ ఎరువుల ఫ్యాక్టరీ ప్రాంతంలోని స్థానిక గ్రామీణ ప్రజల తొలగింపునుగూర్చి ప్రభుత్వం పెండలాడే మేలుకోకపోతే, ఫ్యాక్టరీ పని కుంటుపడే ప్రమాదమున్నదని వార్తలు తెలియజేస్తున్నాయి.

కేరళంలో రెండవ పెద్ద ఎరువుల ఫ్యాక్టరీ సంగల్ ఫ్యాక్టరీయన్న విషయం పాఠకులకు విదితమే.

ఫ్యాక్టరీ ప్రాంతంలోని భూములు నుండి అనేకమంది గ్రామీణ ప్రజల్ని కేంద్ర ప్రభుత్వం వెళ్ళగొట్టింది. ఈ స్థలంలోనే ఎరువులఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగుతూంది. నష్టపరిహారం సంగతి ఎలా వున్నా, కనీసం మూడు కొత్త గ్రామాలు ఏర్పర్చి పునరావాసం కల్పించమని నిర్వాసితులు కేంద్రాన్ని అర్థిస్తున్నారు.

పునరావాసం కల్పించడానికి ఏదో ఒక సహాయం చేస్తానని కేంద్రం అంటూంది. అయితే, తమకు కొత్త యిళ్ళు కట్టించడానికే ఫ్యాక్టరీ ప్రాంత భూముల్ని వదలి వెళ్ళమని ప్రజలు అంటున్నారు.

ఈ విషయాలపై ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకుగాను నిర్వాసితులు ఉద్యమాన్ని లేవదీశారు. ఈ సందర్భంలో యింతవరకూ 108 మంది నిర్వాసితులు అరెస్టుచేయబడ్డారు.

పాలోషియార్వూర్ జిల్లా (ఇక్కడే ఎరువుల ఫ్యాక్టరీ నిర్మితమయేది) లోని అనేకమంది రాజకీయ నాయకులు, నిర్వాసితులతో ప్రత్యక్షసంప్రదింపులు జరిపి, అరెస్టుగావింపబడ్డ వ్యక్తుల్ని విడుదల చేయవల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు (ఎ. పి ఏ)

లెబనాన్ ప్రభుత్వ వాదన నిరాకరణ

బరాస పరిశీలకుల బృందం సమర్పించిన రెండో నివేదిక అంశాలు

బీరూట్, జూలై 27

లెబనాన్‌లోకి ఇతరదేశాలనుంచి కొంగచాటుగా పెద్దఎత్తున సాయుధులు ప్రవేశించారనిగానీ, ప్రవేశిస్తున్నారనిగానీ చెప్పటానికి ఇంతవరకు ఎలాంటి ఆధారాలు కన్పించలేదని బరాస పరిశీలకులు తమరెండవ నివేదికలో పునరుద్ఘాటించారు.

పరిశీలక బృందంలోని ముగ్గురు సభ్యులూ ఈ విషయంలో ఏకాభిప్రాయం కల్గియున్నారని తెలుస్తోంది. రెండవ నివేదికను పరిశీలక బృందం నాయకుడు నిన్నరాత్రి బరాస కార్యదర్శికి సమర్పించారు.

రెండవ నివేదికలోని ప్రధానాంశాలు ఇవి:

1 లెబనాన్ తిరుగుబాటుదారుల వద్ద ఆయుధాలు వున్నమాట నిజం. అయితే వాటిని వారు ఎక్కడనుంచి సంపాదించారో రుజువు కాలేదు.

2. ఇతర దేశాలవాళ్ళు తిరుగుబాటుదారులతో చేరి, పోరుతున్నారని చెప్పటానికి ఎలాంటి నిదర్శనాలు కన్పించటంలేదు.

3. తిరుగుబాటుదారులు సాగిస్తున్న చర్యలు సమన్వితా పద్ధతిలో కొనసాగుతుంటేలేదు. అందుచేత బయట నుంచి ఎవరో ఈ తిరుగుబాటునునడుపుతున్నారని చెప్పటంసాధ్యపడదు.

బరాస పరిశీలకుల బృందం రెండవ నివేదిక ఈవారంలో ప్రకటితం కావచ్చునని తెలుస్తోంది.

బరాస పరిశీలకులు తిరిగి సిరియా లెబనాన్ సరిహద్దులలో తిరుగుబాటుదారుల ప్రాంతంలో తనిఖీ చర్యలు ప్రారంభించారు.

బీరుట్ పోరాటంలో యువతులు

బీరుట్, జూలై 26

బీరుట్‌లో అల్లరి రాగ్రాలు పోరాటం సాగిస్తున్న విప్లవకారులలో యువతులుకూడా కలరని "ప్రెస్ ఆఫ్ ఇండియా" ప్రత్యేక విలేఖరి తెలుపుతున్నారు.

పురుషులతో పాటు యువతులు కూడా ఆయుధాలు ధరించి, రాత్రి గడల (బ్యారికేడ్స్) మధ్య రోజుకు 18 గంటల చొప్పున కాపలా కాస్తున్నారు.

కేవలం రెండు వారాలపాటు సైనిక శిక్షణ పొందిన నిమ్మట, ఆ యువతులు రణరంగంలోకి దుమికారు.

"లెబనాన్ అధ్యక్షుడు కామిల్ చామూన్ లెబనాన్ ప్రజలకు ఘోరాన్యాయం చేస్తున్నాడు. అతను దురాక్రమణ పరుడు. అమెరికనులు అలాంటి అధర్మపరుణ్ణి బలపరుస్తున్నారు" అని సమీరామన్నో అనే యువతి ఒకరక్షణశిబిరంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పింది.

16 సంవత్సరాల యువతి జీనాబ్ తుస్రీ అనే మరొక యువతి ఇలా చెప్పింది; "నేను బాకీకాన్ని ప్రేమిస్తున్నాను. మాతృదేశరక్షణకు పోరాడుతున్నాను. పురుషులకు ఆదర్శప్రాయం కావాలన్న దృష్టితో ఆయుధాలు చేబట్టాను."

ఇలాంటి యువతులు కనీసం 50 మంది అయినా బీరుట్‌లో సాయుధపోరాటాల మధ్య సమర సైనికులవలె జీవిస్తున్నారు.

ఇరాక్ విప్లవ గాథ

ప్రధాని కాసిమ్ కథనం

బాగ్దాద్, జూలై 26

ఇరాక్ విప్లవ రథసారథియైన అబ్దుల్ కరీం కాసిమ్ జూలై 14 వ తేదీన అసలు విప్లవం ఎలా ప్రారంభమైందో మొన్న ఇక్కడ జరిగిన పత్రికాగోష్ఠిలో వివరించారు అబ్దుల్ కరీంకాసిమ్ వెల్లడించిన విశేషాలు ఇవి:

కొద్దిమంది సైనికాధికారులం ముందుగానే ప్లానువేసి, ఆ ప్లానుప్రకారం జూలై 14 వ తేదీన ఇరాక్‌లో రాజరికాన్ని కూలద్రోసి రిపబ్లిక్‌ను స్థాపించాం.

1934 లో సైనికకళాశాలలో ఉత్తీర్ణుడనై బయటకు వచ్చినప్పటినుంచి నేనూ ఇరాక్ ప్రభుత్వ పరిపాలన, విధానాలు అంతకంతకు దుర్భరంగా మారుతున్నవని గ్రహించాను. విప్లవం తప్ప మరోమార్గం లేదని ఆనాడే నిశ్చయించుకొన్నాను.

అయితే అప్పట్లో నేను చిన్న సైనికోద్యోగిని మాత్రమే. లంచగొండి శక్తులను రూపుమాపేందుకు ప్రయత్నం చేయగల్గిన స్థోమత నాకు అప్పట్లో లేదు. అదీకాక, స్వార్థపరుల సంఖ్య చాలా హెచ్చుగా వుంది. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా గద్దెలెక్కి పెత్తనం చలాయిస్తున్న ప్రబుద్ధులు స్వార్థపరులకొమ్ము కాస్తూ, తమకు వారిని దన్నుగా చేసుకొన్నారు.

మా జేళ్ళ క్రితం నేను బ్రిగేడియర్‌గా ప్రొమోట్ చేయబడ్డాను... కొంతమంది ఇరాక్‌అధికారులలోనూ, రాజకీయ నాయకులతోనూ సంబంధాలు ఏర్పరచుకొన్నాను. దేశంలోని దుర్భర పరిస్థితిని ఎలాగైనాసరే మార్పుచేయాలని మేమంతా అభిప్రాయపడ్డాం.

ఇప్పుడు కొత్త ప్రభుత్వంలో ఉపప్రధానిగావున్న కర్నల్ అబ్దుల్ సలామ్ మహమ్మద్ ఆరిఫ్‌కూడా నా అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవించినవారిలో ఒకరు. నేను సైనికకళాశాలలో అధ్యాపకుడుగా పనిచేసిన రోజుల్లో ఆయన ఆయన జూనియర్లలోని కుంచిగుణాలను నేను ఆనాడే గుర్తించాను. అలాగే ఇప్పటి మంత్రివర్గంలో అనేకమంది నా సహాధ్యాయులు. దాదాపు మేమంతాఒకేతరానికి చెందిన వాళ్ళం. అనేక కారణాలకు గురైన వాళ్ళం. మా జీవితంలో రెండు యుద్ధాలను చూశాం. శాంతికోసం పరితపించే వ్యక్తులం.

అవకాశం

1956లో విప్లవంప్రారంభించటానికి పరిస్థితులు పరిపక్వం కాలేదు. విప్లవానికి అనేక ప్లానులు వేశాం. అయితే మా ప్లానులను రహస్య పోలీసుశాఖవారు ముందుగానే పసిగట్టినందువల్ల అవన్నీ కమ్మి అయిపోయాయి.

ఎట్టకేలకు విప్లవం ప్రారంభించటానికి మాకు ఒక సువర్ణావకాశం లభించింది. విప్లవాన్ని అన్నివిధాల బలపర్చటానికి ప్రజలు సంసిద్ధంగా వున్నారు. ప్రజల మనోగతాభిప్రాయాలను నేను స్పష్టంగా గ్రహించగలిగాను.

"జాగ్రత్తగా ప్లాను చేశాం. రహస్యంగా సన్నాహాలు పూర్తి చేశాం. ప్రజల సహకారంతో సైనికాధికారుల సారథ్యంల

రేడియో

బుధవారం జూలై 30

విజయవాడ

ఉదయము : 6-40 భక్తిరంజని; 7-15 ఎస్. సి. వి. జగన్నాథాచార్యులు; 7-45 సంగీత శిక్షణ; మధ్యాహ్నం : 1-0 శాస్త్రీయవాద్య సంగీతము; 1-30 సుగమసంగీత్; 2-0 క్లారినెట్ : నిలయ విద్వాంసుడు; 2-20 ఉ॥ పా॥ విద్యార్థులకు 2-50 క్లారినెట్ : నిలయ విద్వాంసుడు; 3-0 మా॥ పా॥ విద్యార్థులకు, ఇంగ్లీషు పాఠము, ప్రపంచ దర్శనము : ఏడు అద్భుతాల ప్రసంగము, పాఠశాలల నుండివచ్చిన వార్తలు; సాయంత్రం : 6-15 గ్రామస్థులకు – విశేషాలేమిటి ? జానపద గేయము, కావ్యపఠనము: బసవపురాణము ప్రసంగము, కేశభ్యుదయ ప్రణాళికల ప్రసంగము, పర్యేక్షణానికి రైతులకు సూచనలు, ప్రకటనలు, ధరలు వాతావరణము: 7—0 తెలుగున వార్తలు 7—15 గ్రామస్థులకు : మద్రాసు నుండి రికార్డు; 7-45 ఫిల్మ్‌గీతాలు; 8-30 ఢిల్లీ నుండి రికార్డు; 8-50 శాస్త్రీయ వాద్య సంగీత్; 9-15 ఎస్. సి. వి. జగన్నాథాచార్యులు; 10-0 కవిరాయని జోగారావు, వీణ; 10-30 సమాప్తి

హైద్రాబాద్

ఉదయము : 7-15 (విజయవాడ నుండి రికార్డు); 7-45 సుగమ సంగీత్; మధ్యాహ్నం : 12-30 ఫూల్; 1-0 కన్నడమున కార్యక్రమము; 2-0 సుగమసంగీత్; 2-20 ఉ॥ పా॥ విద్యార్థులకు; 2-50 వీణాసంగీతం; 3-0 మా॥ పా॥ విద్యార్థులకు (విజయవాడ నుండి రికార్డు); సాయంత్రం : 6-15 గ్రామసీమ : విజయవాడనుండి; 7-30 మద్రాసునుండి రికార్డు; 8-50 సుగమ సంగీత్; 9-30 పి చెల్లప్ప; 11-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాసు

ఉదయము : 7-15 వాద్యసంగీతము; మధ్యాహ్నం : 12-0 కార్మికులకు (తమిళము); 2-0 ఆకాశవాణి రికార్డు–; 2-20 ఉ॥ పా॥ విద్యార్థులకు; 2-50 విజయవాడనుండి రికార్డు; 3-0 మా॥ పా॥ విద్యార్థులకు; సాయంత్రము : 6-15 గ్రామస్తులకు; 7-15 గ్రామస్థులకు; 7-30 'స్పష్టిలో తీయనిది స్నేహమేనోయ్' ప్రసంగం ఆచంట జానకిరామ్; 8-0 విజయవాడనుండి రికార్డు; 9-35 గానలహరి; 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, జూలై 28

[మధ్యాహ్నాన 1 గం॥ వరకు]

బంగారం ధరలు

మేలిమి పుట్లు	రు	107	0 0
మూసా		106	8 0
సవరము		72	8 0
కెండి 100 తులములు		180	0 0
1 తులము		1	14 0

ధాన్యం ధరలు

24 నెంబరు కొత్తది	రు	28	0 0
కంకసన్నాలు		26	8 0
12 నెంబరు		26	0 0
అక్కుర్లు		25	12 0
కనుము		25	12 0
కొనామణి		25	0 0

బియ్యం ధరలు

24 నెంబరు (కొత్తది)	రు.	69	0 0
కంకసన్నాలు		61	0 0
12 నెంబరు		60	0 0
అక్కుర్లు		59	8 0
కనుము		59	0 0
కొనామణి		58	8 0

అవరాల ధరలు

మినుములు 240 పౌ॥		52	0 0
కందులు		50	0 0
పల్లిపప్పులు (మూటాది)		65	0 0
పచ్చిపప్పులు 280 పౌ॥		66	0 0
శనగలు (శేరాది)		48	0 0
,, (పంజాబు)		42	8 0
ధనియాలు (90పౌనులు)		25	0 0
తులసలు		41	8 0
ఆముదాలు		48	8 0
పంచదార (తెల్లయ్యారు)		104	8 0
కొబ్బరినూనె డబ్బా		39	0 0
కిల్లంపల్లి	క్వింటాలు	10	8 0
బెల్లం	,,	8-8-0	6 4 0
మిర్చి	,,	16-0-0	18 0 0
నీరుల్లి		2-0-0	2 4 0
శింతపండు	,,	4-8-0	6 8 0
నువ్వులనూనె	,,		33 0 0
కేపులసరుకు 171 పౌ			
దడ్డయ్యాకేటు		69	0 0
కోడాద		70	0 0
నూనె మణుగు		18	0 0
,, కేజీ 160 పౌనులు		20	0 0
కొబ్బరికాయలు 1000 పాత		190	0 0

పార్టీ నిర్మాణస్థితి బాగుపడినప్పుడే పురోభివృద్ధిసాధ్యం

వరంగల్లు పట్టణ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారి హెచ్చరిక

వరంగల్లు, జూలై 24

వరంగల్ పట్టణ కమ్యూనిస్టు పార్టీ 3 వ మహాసభ ఈ నెల 19, 20 తేదీలలో జరిగింది.

19 వ తేదీ సాయంత్రం 4 గంటలకు పార్టీ కార్యాలయం నుండి మహాసభ స్థలానికి పట్టణ పార్టీ సభ్యులు, సానుభూతిపరులు రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారిని వూరేగింపుతో తీసుకొని వెళ్ళారు. ఆరోగింపు పాడిన కార్మిక పాటలన్నీ "భారత కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్" మధ్యప్రాచ్యంలో సామ్రాజ్యవాదుల దోపిడీ అంతం కావాలి" "ప్రపంచ శాంతి వర్ధిల్లాలి" మొదలైన నినాదాలు మారుమ్రోగినవి.

మహాసభకుముందు రాష్ట్రకమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ యస్. రామనాథం గారు పార్టీజండా వెత్తారు.

మహాసభను పార్టీ సభ్యులు, సానుభూతిపరుల సమక్షంలో ప్రారంభిస్తూ శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు, అమెరికా బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మధ్యప్రాచ్యంలో ఇజీప్టుపై దుస్సాహసాన్ని, దురాక్రమణ దుర్యటనలను తీవ్రంగా నిరసించారు.

వారిలా అన్నారు :

సామ్రాజ్యవాదానికి తుది గడియలు సమీపించినట్లు కన్పిస్తున్నది. అయితే సామ్రాజ్య నిర్మూలనం యుద్ధంద్వారా కాక శాంతియుతంగానే జరిగిపోవాలని ప్రపంచప్రజలు కోరుకుంటున్నారు. సామ్రాజ్యవాదుల యీ దుస్సాహసాన్ని సకాలంలో అరికట్టటానికి శాంతిశాసకులయిన భారత ప్రధానివంటి ప్రముఖుల ప్రయత్నిస్తున్నారు. వారి కృషి సఫలం కావాలనే కమ్యూనిస్టులు, శాంతిశాసకులూ కోరుతున్నారు. అయినా, సామ్రాజ్యవాదులు మంచి మాటలతో తమ దురాక్రమణ ధోరణిని సవరించుకోకపోతే, తగిన మందు కూడా వేయడానికి సోవియట్ ప్రపంచం సోవియట్ నాయకత్వాన సిద్ధంగానే వుంది.

నేటి దశలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తిని గురించి చెబుతూ, మన దేశంలో ప్రజా ఉద్యమాభివృద్ధికి మంచి అవకాశాలున్నప్పటికీ నేటి మన నిర్మాణ స్థితిని చక్కదిద్దుకోకపోతే, మన మింక అడుగుముందు వేయలేమని రాజేశ్వరరావుగారు హెచ్చరించారు.

ప్రారంభోపన్యాస అనంతరం పార్టీ సభ్యులతో మహాసభ ప్రశాంతంగా జరుపబడింది.

రెండు రోజుల్లోనూ, కార్యదర్శి ప్రవేశపెట్టిన నివేదిక, కార్మిక రంగంలో స్థానిక పార్టీ కార్యకలాపాలకు సంబంధించిన రెండు డాక్యుమెంట్లు దీర్ఘంగా చర్చించబడి ఆమోదించబడినవి.

తీర్మానాలు

వరంగల్ నగరంలో క్షయరోగపత్రి చుట్టుప్రక్కల మాదుచిల్లాల గోడుల కోసం ఉపయోగపడవలసి వున్నప్పటికి, హాస్పిటల్లో బెడ్స్ సౌకర్యం సరిగా లేదనీ, కనీసం 500 మందికి చికిత్స చేయడానికి తగినంత రోగ్యాటు చేయాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ, మహాసభలో ఒక తీర్మానం ఆమోదించారు.

భారత ట్రేడ్ యూనియన్ వుద్యమానికి మూలపురుషులలో ఒకరైన శ్రీ చక్రియ్యచెట్టియార్ స్మృతికి మహాసభ తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ మరో తీర్మానాన్ని ఆమోదించింది.

20 వ తేదీ సాయంత్రం 8 గంటల అనంతరం 19 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి శ్రీ టి. యల్. నరసింహారావుగారిని కార్యదర్శిగా యెన్నుకొన్నారు.

ఆ పిదప రాత్రి 9 గంటలకు బహిరంగసభ జరిగినది. శ్రీ ముల్కా గోపాలుగారు అధ్యక్షత వహించారు. రాష్ట్ర కమిటీ కార్యదర్శి శ్రీచంద్ర రాజేశ్వరరావు, శ్రీ వి. వేణుభట్లు రామనాథం, శ్రీ టి. యల్. నరసింహారావుగార్లు కార్మికోద్యమాన్ని వివరిస్తూ ఉపన్యసించారు. మహాసభలో జరిగిన తీర్మానాలు వివరింపబడ్డాయి. ఆపై జ్ఞాపకార్థాలమధ్య మహాసభ ప్రారంభమైనది.

కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశాలు

నందికొట్కూరు తాలూకాలో

నందికొట్కూరు, జూలై 20

కర్నూలుజిల్లా నందికొట్కూరు తాలూకాలో ఆత్మకూరు, పిడ్డ అనంతపురం, శ్రీపతిరావుపేట, లింగాల, రుద్రవరం, తరిగోపుల, వాటిపాడు, గణపవరం, తంగెడంచర్ల గ్రామాల కమ్యూనిస్టుపార్టీ శాఖల సభ్యుల - సానుభూతిపరుల సమావేశాలు ఆత్మకూరు, తంగెడంచర్ల, లింగాల గ్రామాలలో ఈ నెల 18 వ తారీఖున జరిగాయి. ఈ సమావేశాలలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి మండ్ల నూబ్రారెడ్డిగారు మరియు అమృతసర్ మహాసభలో ఆమోదించిన పార్టీ నిబంధనావళిని గురించి, నూతన తీర్మానాన్ని గురించి, నేటి జాతీయ-అంతర్జాతీయ పరిస్థితిని గురించి రిపోర్టు ఇచ్చారు.

ఒంగోలుతాలూకా అద్దంకి గ్రామములో ప్రప్రథమగ 40 మంది సభ్యులతో యువజనసంఘము స్థాపించుకొన్నారు.

సంఘానికి దాసరి రంగయ్యను అధ్యక్షులుగాను, శ్రీ టి ఆనందరావును కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు.

ఈనెల 22 వ తేదీన విజయవాడ – శ్రీ మూలపాటి వివిధులలో జరిగిన బి. ఎ. యస్. గ్రాడ్యుయేట్స్ వారి కెంపుజుక్కి చిత్రం శత దినోత్సవాల ఫొటో. (ఎగువనుండి కుడికి) (1) డిస్ట్రిబ్యూటర్లయిన శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావుగారు ఎగ్జిబిటర్లయిన శ్రీ పోనిన శ్రీనివాసరావుగారికి జరుపుతున్న దృశ్యం. మధ్య కుర్చీలో నున్నవారు యీ ఉత్సవాలకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ జి. సుబ్బరాజుగారు. (2) నటులు శ్రీ నాగేశ్వరరావు జరుపుతున్న స్వీకరిస్తున్న దృశ్యం. (3) బహుమతుల ప్రదానం జరిపిన శ్రీమతి జి. సుబ్బమ్మగారు నిర్మాత శ్రీ వి. ఎ. సుబ్బారావుగారికి డిస్ట్రిబ్యూటర్లయిన సదస్యులు బహుమతిని బహుకరిస్తున్న దృశ్యం.

రాయలసీమ పవర్ సిస్టం ఎంప్లాయీస్ యూనియన్

గుంతకల్లు, జూలై 21

రాయలసీమలోని విద్యుచ్ఛక్తి కార్మికోద్యోగులు, కార్మికులు ఈ నెల 19, 20 తేదీలలో గుంతకల్లులో సమావేశమై ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి పనివారల సంఘం పేరుగా "రాయలసీమ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్" అను పేరుతో ఒక సంఘాన్ని స్థాపించుకున్నారు. సభకు అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుండి దాదాపు 80 మంది ప్రతినిధులు వచ్చారు. స్థానిక మున్సిపల్ హైస్కూలులో సభ జరిగింది.

మొదటిరోజు శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డిగారి అధ్యక్షతన ప్రతినిధుల సమావేశం జరిగింది. వచ్చిన ప్రతినిధులంతా తమ తమ ప్రాంతాలలో కార్మికులు అనుభవిస్తున్న యిబ్బందులను గురించి, అధికారులు అనుసరిస్తున్న నిరంకుశ పద్ధతులను గురించి చెప్పారు.

రెండోరోజు కార్యక్రమం నిర్వహణకై ఆహ్వానింపబడిన కార్మిక నాయకుడు శ్రీ కె. యల్. నరసింహం గారికి స్వాగత మివ్వడానికి కార్మికులంతా ఉత్సాహంగా తైలుస్టేషనుకు వెళ్ళారు. కాని శ్రీ కె. యల్. నరసింహంగారు రాలేదు. రాజు గారు సభకు అధ్యక్షత వహించారు. ఆ నాటి సమావేశంలో రాయలసీమలోని విద్యుచ్ఛక్తి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తీవ్రంగా చర్చించి మానుసంతరావు కమిటీ నిబంధనలను రోజువారీ కూలీలకు వర్తింపజేయాలనీ, ప్రస్తుతము ఉన్నటువంటి వర్క్ ఛార్జీడు, యస్. యం. ఆర్. తరగతులను రద్దు చేసి, పర్మనెంటు, టెంపరరీ తరగతులుగా విభజించాలనీ, యస్. యం ఆర్. లతో సహా కార్మికులందరికీ సీనియారిటీ లిస్టులను తయారు చేసి ఆ క్రమసక్రమంలో ప్రమోషన్‌లు యివ్వాలనీ మొదలగు గానాల తీర్మానాలు చేశారు.

అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ కె. యల్. నరసింహంగారిని అధ్యక్షులుగాను, శ్రీ వి. వి. ఆర్. రెడ్డిగారిని ఉపాధ్యక్షులుగాను, శ్రీ పి. యస్. నాగేశ్వరరావుగారిని ప్రధాన కార్యదర్శిగాను, 12 మందిని కార్యవర్గ సభ్యులుగా నూ ఎన్నుకున్నారు.

సాయంత్రం బహిరంగసభలో జరిగింది. శ్రీ కె. యల్. నరసింహం, సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ టి. యస్. మహాదేవసింగ్, శ్రీ సి. పదారావు (యం. యల్. సి.) గార్లు సభలో ఉపన్యసించారు.

సహకార చేనేత సంఘ సర్వసభ్య సమావేశం

విజయవాడ, జూలై 26

ఆంధ్ర స్టేట్ అపరేటివ్ వీవర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం ఈ నెల 22 వ తేదీ శ్రీ అవ్వారి వీరయ్యగారి అధ్యక్షతన జరిగింది. ఈ దినువారితో నూతన కార్యవర్గం ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు : శ్రీ గుత్తా రాజారావు (ఎం.ఎల్.ఏ) ఉపాధ్యక్షులు: వెంకటేశ్వరరావు, కార్యదర్శి: శ్రీ సోముల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి: శ్రీ పెనుమర్తి గోపాలం, కోశాధికారి: శ్రీ అవ్వారు కృష్ణమూర్తి, మరో ఆరుగురు సభ్యులు.

రాష్ట్ర కార్మిక సంఘానికి విరాళం

విజయవాడ, జూలై 26

సామర్లకోట డక్కన్ సుగర్ అండ్ ఆల్కాలీ కంపెనీ వర్కర్స్ యూనియన్ వారు ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు రు. 200 లు విరాళంగా యిచ్చారు.

ఎ. పి. టి. యు. సి. ఉపాధ్యక్షులు డాక్టరు రాజబహదూర్ గౌడ్, కార్యదర్శి జోళ్యపట్ల సత్యనారాయణగార్లు సామర్లకోట వెళ్ళిన సందర్భంలో వారికి ఈ మొత్తం యిచ్చారు.

చైనా పర్యటన అనుభవాలు

శ్రీ వల్లభరావు వివరణ

విజయనగరం, జూలై 25

పార్లమెంటు సభ్యులు శ్రీ జి. వి. వి. వల్లభరావుగారు విజయనగరం "రాన్స్ ట్యుటోరియల్ కళాశాల పార్లమెంటు" ప్రారంభోత్సవ సందర్భంలో ఉపన్యసిస్తూ, చైనాలో తమ పర్యటనానుభవాలను వివరించారు.

తొలుత వారు రాజకీయాలను ప్రస్తావించి, శాసనసభలలో రాజకీయాలు వుండాలన్న వారిలో తాను ఒకరినని చెప్పారు. రాజకీయాలంటే నదుపు ఉన్నదనీ, తిరకాసనీ అన్నారు. మనదేశ పరిపాలనా విధానం ఆర్థిక, సాంఘిక విద్యావిధానాలను ప్రతివిద్యార్థి తెలుసుకోవాలని నా అభిప్రాయం. విద్యార్థులకు రాజకీయాలు వుండకూడదు అన్నవాడ ఒకప్పుడు మీ మధ్యనే నడుచుకున్న వారు మాత్రమే. ఇప్పుడు పెద్దవారై రాజకీయాలు నడ్డంతున్నారు రాజకీయాలంటే ఎప్పటి కప్పుడు మారేదిశావు. విద్యార్థులను పబ్లిక్ సర్వీసు కమిషన్‌లో మరణశిక్ష ప్రధాని ఎవరు అంటే జిన్నా అనో మరొకరనో చెప్పేవారు కూడా వున్నారు. ఇందుకు కారణం రాజకీయాలు లేకపోవడమే. అందుచేత ప్రతివిద్యార్థి దేశరాజకీయ పరిస్థితులను తెలుసుకోవడం అవసరమన్నారు.

చైనాలో తమ పర్యటనానుభవాలను వివరిస్తూ, రెండు వేలమంది విద్యార్థులువున్న కాలేజ్ యూనివర్శిటీలో ఈనాడు 12 వేల మంది విద్యార్థులు వున్నారంటే విద్యావిధానంలో ఆ ప్రజాస్వామ్యం ఎంత కృషి చేసిందో మనం తెలుసుకోవచ్చునన్నారు. మనదేశంలో కాలేజీలలో విద్యార్థులకు సీట్లుదొరకకపోవటంచేత అశ్రిత పక్షపాతం జరుగుతున్నది. చైనాదేశంలో పుత్తిర్లులైన విద్యార్థులకు, వుద్యోగ గ్యారంటీవున్నది. మనదేశంలో అలాంటి గ్యారంటీ లేదు. గాంధీనిగురించిమాట్లాడుతున్న మనదేశంలో గాంధీ ఆశయాలను మరచిపోతే, చైనావారు మాత్రం అమలు జరుపుతున్నారు. గాంధీగారి నిరాడంబర విధానం, బుద్ధిని నుగుణాలు, జనిక్ పట్టుదల – వాటిని చైనాదేశప్రజలు ప్రభుత్వం ఆచరించి అమలు జరుపుతున్నారని చెప్పారు.

సభా ప్రారంభంలో ప్రిన్సిపాల్ గారు అల్పాహారమిందు ఏర్పాటు చేశారు.

విక్రయదారులేని కొట్టు

కొనకూరు, జూలై 24

కొనకూరు శ్రీ వేంకటేశ్వర సుబ్బయ్య హైస్కూలులో విక్రయదారులేని ఒక కొట్టును ఏర్పాటు చేశారు. అందులో పుస్తకాలు, పెన్సిళ్ళు వగైరా వుంచబడ్డాయి. విద్యార్థులు అక్కడ డబ్బాలో డబ్బు వేసి తమకు కావలసిన వస్తువులను తీసికొన్నారు. విక్రయశాల యిప్పటికీ సక్రమంగానే పనిచేస్తున్నది.

పర్యవేక్షణ కొరకు కొనకూరు వచ్చిన శ్రీ వి. వెంకయ్య (బాపట్లజిల్లా విద్యాశాఖాధికారి ఆంతరంగిక సలహాదారు) గారు విక్రయశాల స్థాపనను శ్లాఘించారు. ఈ శాలస్థాపన ఆంధ్ర విద్యారంగ చరిత్రలో అపూర్వమనీ, అందరికీ ఆదర్శం కావలసినదే అభినందనం తెలియజేశారు.

మృత్యువు వాతబడ్డ కార్మిక కుటుంబానికి పరిహారం

రేపల్లె, జూలై 26

నగరం పంచదార ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మంజే పిచ్చయ్యగారు ఈ దినువ ప్రకటన చేస్తున్నారు.

అరుమూసాలక్రితం నగరం పంచదార ఫ్యాక్టరీలో మేనేజిమెంటు అశ్రద్ధవలన ఊడా జోళేశ్వరరావు అనే కార్మికుడు బైలర్ కాలియర్ క్రింద పడి చనిపోయాడు. ఈ కార్మికుని మృతికి ఫ్యాక్టరీవారు నష్టపరిహారం చెల్లించాలని వర్కర్స్ యూనియన్ ఆందోళనచేసి విజయం పొందింది.

రోజుకు రెండు రూపాయల కూలి చొప్పున కార్మికుని కుటుంబానికి 1800 రూపాయలు రావలసి వుండగా మేనేజిమెంటువారు తమ మనస్తత్వపుస్తకాలలో తక్కువ కూలి యిస్తున్నట్లు రికార్డు సృష్టించి ఆ నష్టపరిహారాన్ని రు. 1050 లకు కుదార్చారు.

ఈ నష్టపరిహారాన్ని నిర్ణయించిన తరువాత ఆర్. డి. ఓ. వచ్చి దర్యాప్తు చేసి పోయారు. దర్యాప్తు అయిపోయి రెండు నెలలు గడచినా యింతవరకు జోళేశ్వరరావు తల్లిదండ్రులకు ప్రభుత్వం నిర్ణయించిన రు. 1050 చెల్లించలేదు.

దుర్భాగ్యంలో వుండి అనేక ఆర్థిక యిబ్బందులకు గురిఅవుతున్న వీరికి వెంటనే ఆ డబ్బు యిచ్చివేస్తే ప్రభుత్వంవారు సకాలంలో అందజేసిన సహాయంగా వుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

సభలు-సమావేశాలు

నందిగామ తాలూకా వ్యవసాయ కూలీ సంఘ కార్య సమావేశం నందిగామ ఆఫీసులో ఆగస్టు 4 వ తేదీ 11 గంటలకు జరుగుతుంది. గుంటూరు బాపనయ్యగారు పాల్గొంటారు అవుతారు.

లేఖలు

పరవతి సౌకర్యాలు లేక రైతుల అవస్థ

సుమళయా,

పార్వతీపురం తాలూకా "పరవపాడు" నుండి "చింతలవెగాం" వరకు 15 గ్రామాలు వున్నాయి. యిక్కడ సామాన్య రైతులు పడుతున్న బాధలు చాలా కలిగిస్తున్నాయి. పశువులను సహితం బురదలో జారిపోయిన పరిస్థితులను చాలా చూశాను. యిక్కడ సంవత్సరానికి సుమారు 20 కుంచాల నుండి 25 కుంచాలవరకు బురదబాధలకు- పడ్డి చెల్లించాలి. అవసర సమయంలో యింకా సామాన్య కుటుంబీకులు కూడా అప్పులు పడుతూ, పడ్డి వ్యాపారస్థులు కోరిన కోర్కెలు ప్రకారం నోట్లు వ్రాస్తున్నారు. ఈ ప్రాంతంలో హాస్పిటల్ సౌకర్యాలు చాలా అవసరం. లోగడ ఈ విషయాలను పై అధికారులకు తెలియజేసి వున్నాం. కాని పరిశీలించలేదు.

కుంబ్రాల సత్యనారాయణ

పోరంబోకులో ఇళ్లు కట్టిన పేదలకు బేదఖల్ నోటీసు

కారుమంచి, జూలై 25

ఒంగోలుతాలూకా కారుమంచి గ్రామంలో ఒకతోపు పోరంబోకులో ఇళ్ళు కట్టుకొని తొమ్మిదేండ్లుగా నివసిస్తున్న 40 హరిజన కుటుంబాలకు ప్రభుత్వాధికారులు బేదఖల్ నోటీసు యిచ్చారు.

ప్రక్కనగల కైస్థులకు అక్కడ కావాలనే మిషతో హరిజనకుటుంబాలను తీసివేయించాలని గ్రామంలోని కొందరు పెద్దలు ప్రయత్నిస్తున్నారు. కైస్థులకు ఇప్పటికి 3½ ఎకరాల బయలుంది. కావలసివుంటే ప్రక్కనే మరొక అర్ధ ఎకరం బయలును కలుపుకోడానికి వీలుంది. కాని, గ్రామంలోని పెత్తందారులు ప్రభుత్వాధికారులను లోబరచుకొని, ఎట్లయినా వీరిని అక్కడ నుండి తొలగించాలని ప్రయత్నాలు చేస్తున్నారు.

భూదానంగా ఇచ్చిన భూమి వదలుకోలేని భూస్వాములు

పెద్దకడుబూరు, జూలై 26

ఆదోనితాలూకా పెద్దకడుబూరు గ్రామ పంచాయితీ అధ్యక్షులూ, ఇతర భూస్వాములు, ఆచార్య వినోభాజీ ఆవూరు వచ్చినప్పుడు ఆయనకు దానంగా ఇచ్చిన 19 ఎకరాల భూమి గ్రామములోని పది పేద హరిజనకుటుంబాలకుపంపిణీఅయింది.

ప్రస్తుతము ఆయా భూములలో, పేదహరిజనులకు, ప్రవేశమివ్వకుండా భూములిచ్చిన దాతలు నానా ఇబ్బందులుపెడుతున్నారు. తదివిషయమై తాలూకా రైతు సంఘము తన ఆందోళనను కొనసాగించి అధికారులకు తెలిపి, పై గ్రామ హరిజనులకు ఆయా భూములమీద ప్రవేశమివ్వడానికి ఆయా భూస్వాములకు, తగిన ఆదేశాలివ్వాలని తెలిపి వున్నది. కాని యింతవరకు ఆ అధికారులు తమ కర్తవ్యం నెరవేర్చలేదు.

నెల్లూరులో ప్రెస్ వర్కర్ల సమ్మెనోటీసు

నెల్లూరు, జూలై 24

నెల్లూరు టౌన్ ప్రెస్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం ఈనెల 20 వ శ్రీ పెర్లపాటి రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన జరిగినది.

టౌన్ ప్రెస్ వర్కర్స్ యూనియన్, మేనేజిమెంటువారికి ఇంక్రిమెంట్పు విషయంలో ఏర్పడిన తెగాదాను గురించి గత మూడు మాసములనుంచి సామరస్యముగా పరిష్కరించుకోనుటకు మేనేజిమెంటువారితో యూనియన్ కార్యకర్తలు, పురప్రముఖులు జరిపిన రాయబారములు నిష్ఫలమైనందున, ఈ సభవారు 15 రోజుల నోటీసు యిచ్చి సమ్మె జరిపించుటకు ఏకగ్రీవముగా తీర్మానించారు.



ఉభయత్రా

ఎట్టి గాలిలోనైనా, ఏ రోడ్డుమీదనైనా అతిసురక్షితమైన మోటారు నడకకోసం నిర్మించబడినది

నిజానికు మోటారు వాహనాలు—ఇంతకు పూర్వమెప్పుడూ నిర్మించబడనట్టి అత్యధిక వారని గుణములున్న అరుగని టైర్-బ్యాక్ బ్రేక్ లైనింగును గలిగినటైర్. ప్రమాదకరమైన వంపులు, తడి రోడ్లు, కొండప్రాంతములందు తగ్గు వేగముతోనైన వల్లమునకు దిగుట. ఇట్టి సమయాలందే విరామంగా బ్రేక్ వేయుట, గట్టిగా అదుముకొని యుండుట మీకు అవసరం. టైర్‌స్టోన్ మాత్రమే మీకు ఈ రెండింటినీ సమకూర్చగలదు—ది న్యూ టైర్ స్టోన్ సీలర్సు థాంసియన్ టైర్ మరియు టైర్‌స్టోన్ టైర్-బ్యాక్ బ్రేక్ లైనింగు - అతి సురక్షితమైన మోటారు నడకకోసం ఇంజనీరింగు నేర్పుతో నిర్మించబడినట్టి ఉత్పత్తులు.



టైర్‌స్టోన్
టైర్-బ్యాక్డ్ బ్రేక్ లైనింగ్

Firestone

టైర్‌స్టోన్

న్యూటీలర్స్ థాంసియన్ ట్యూబ్ రహితము ట్యూబ్ సహితము మోటారు నడుపువారికి మనశ్శాంతి గలుగునట్లుగా నిర్మించబడినట్టి టైర్.

P 27

కేరళలో అంతర్యుద్ధ పరిస్థితులు లేవు

— ప్రధాని నెహ్రూ

కలకత్తా, జూలై 27

ఇతర గ్రూపులకు, పార్టీలకు వ్యతిరేకంగా కేరళలోని కమ్యూనిస్టు పార్టీ ఒకరకమైన నిర్బంధచర్యలను అమలుజరుపుతున్నట్లు తనకు ఫిర్యాదులు వచ్చాయని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ తెలియజేశారు.

ఇతర గ్రూపులు, పార్టీలు తమపై ఒకరకమైన నిర్బంధచర్యలు అమలు జరుపుతున్నట్లు కమ్యూనిస్టుపార్టీ నుండికూడా ఇలాంటి ఫిర్యాదులే తనకు అందాయని శ్రీ నెహ్రూ తెలిపారు.

నిన్న క్విలన్ వద్ద జరిగిన పోలీసు కాల్పులపై విశేషతలు అడిగిన ప్రశ్నలకు శ్రీ నెహ్రూ సమాధానం చెప్పుతూ పైవిధంగా చెప్పారు.

మరొక ప్రశ్నకు శ్రీ నెహ్రూ జవాబు చెప్పుతూ కేవలం పోలీసు కాల్పులు జరిగినంత మాత్రాన కేరళలో కేంద్రం జోక్యంకలిగించుకోవడం న్యాయసమ్మతం కాజాలదని అన్నారు.

"కేరళను మాసి కంగారు పడవలసిన పనిలేదు. అక్కడ పరిస్థితులు కూడా అంతర్యుద్ధానికి దారితీసేవిగా లేవు. రెండు పార్టీలమధ్య జరిగే చిన్నచిన్న కలహాలను అంతర్యుద్ధంగా చేర్కొనకూడదు."

కేరళ ప్రజల శాంతిస్వభావాన్ని మెచ్చుకొంటూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు:

"రాజకీయాలను తక్కిన విషయాలను అలా వుంచండి. కేరళ భారతదేశంలోకల్లా శాంతియుతమైన ప్రాంతం. అక్కడ ప్రజలు ఒకరి కలవను మరొకరు పగులగొట్టుకోరు. అలాంటివారు దౌర్జన్యచర్యలలో పాల్గొనడం చాల దురదృష్టకరమైన విషయం."

రుమేనియానుంచి రష్యా బలాల ఉపసంహరణ

మాస్కో, జూలై 26

రుమేనియాలోని సోవియట్ సైనిక బలాలన్నింటిని ఉపసంహరించటం నిన్నటితో పూర్తి అయినదని టాస్ వార్తాసంస్థ ఈ నేల ప్రకటించింది.

ఆంధ్ర శాసనసభా పి.డి.యఫ్. కమ్యూనిస్టుపక్ష నిస్తుపక్ష సమావేశం

ఆగస్టు 8 వ తేదీన

హైదరాబాద్, జూలై 27

ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని పి. డి. యఫ్. కమ్యూనిస్టుపక్ష సభ్యుల సమావేశం ఆగస్టు 8 వ తేదీ రాత్రి 8-30 గంటలకు పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

ఎజెండా:

(1) ఎన్నికసభలో పార్టీవారు చేసిన ఎన్నిక. (2) శాసనసభాపార్టీ కార్యవర్గం ఎన్నిక. (3) శాసనసభలో తచ్చే బిల్లులపై చర్చ. (4) శాసనసభా పార్టీకి సంబంధించిన వివిధ ఉపసంఘాల పునర్నిర్మాణం; ఇంకా తదితరవిషయాలు.

శాసనసభలోనూ, శాసన మండలిలోనూగల పార్టీ సభ్యులంతా సకాలంలో హైదరాబాదుకు చేరుకొని సమావేశంలో పాల్గొనాలని పార్టీ నాయకులు శ్రీ సుందరయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

పరిస్థితిని మరింత విషమింప జేసేందుకు ప్ర.సో. పార్టీ పథకం

ఎర్నాకులం, జూలై 27

"కేరళప్రభుత్వం విద్యార్థులపట్ల అనుసరిస్తున్న విధానాన్ని ఖండించేందుకు జూలై 29 వ తేదీని రాత్రి మంతటా నిర్బంధవ్యతిరేక దినంగా జరపవలసిందని" కేరళ ప్ర. సోషలిస్టు పార్టీ ఒక ప్రకటన చేసింది. ఆదివారం కమ్యూనిస్టు వ్యతిరేక లంకరితోనూ కలిసి ప్ర సోషలిస్టు పార్టీ ప్రదర్శనలనూ, యాత్రలనూ, సభలనూ జరపాలన్నది.

అణూఉద్యమం సాకుతో దురాగతం

కాలికట్, జూలై 27

బోటు రేట్లను తగ్గించాలన్న పాటతో కేరళలోపలనోట్లతీవ్రమైన అలజడి కలిగిస్తూన్న విద్యార్థుల కొందరు నిన్న బడగర సమీపంలో కన్నమూర్‌కి వెళ్తూన్న ప్రభుత్వ బస్సును అడ్డగించి, దానిపై రాళ్ళు రువ్వి అద్దాలను పగులగొట్టారు. ఆ బస్సు డ్రైవరుకూడా తూట్లు పొడిచారు. ఆ సందర్భంలో పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి కేసుపెట్టారు.

ఇది జరిగిన తరువాత కాలికట్ జిల్లాలోని ప్రభుత్వ బస్సులకు పాయుధ పోలీసు రక్షణను ఏర్పాటు చేశారు.

క్విలన్ సమీపంలో 144 వ సెక్షన్

క్విలన్, జూలై 27

క్విలన్ అడిషనల్ జిల్లా మాజిస్ట్రేటు కుందర, తూర్పుపల్లెరు క్విలన్‌లు, చవర, కరుణగపల్లి, పరవూర్ ప్రాంతాల్లో 144 వ సెక్షనును వారంరోజులపాటు అమలుజరుపుతూ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. క్విలన్‌కి సమీపంలోఉన్న చందనతోపులోని జీడిపప్పు ఫ్యాక్టరీ వద్దనే సమ్మెదారులు పోలీసులపై రాళ్ళు రువ్వడమూ, పోలీసులు కాల్పులు పాల్పడడమూ జరిగింది.

తిరుచూరు, ముకుందపురం తాలూకాల్లో కూడా

తిరుచూరు, ముకుందపురం తాలూకాల్లోనూకూడా 144 వ సెక్షనును అమలుజరుపుతూ తిరుచూరు అడిషనల్ జిల్లా మేజిస్ట్రేటు నేడు ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వు సభలనూ, ఊరేగింపులనూ, నలుగురుకన్నా ఎక్కువమందిగా గుమికూడడాన్నీ, ఆయుధధారణనూ నిషేధిస్తూంది. ప్రాణాలకూ, ఆస్తులకూ, ఆరోగ్యాలకూ అపాయం లేకుండా కాపాడేందుకు ఈ నిషేధపు ఉత్తర్వులు అవసరమయాయని మేజిస్ట్రేటు ప్రకటనలో వివరించారు.

వరంద్రపల్లి ఘటనల సందర్భంలో 21 మంది అరెస్టు

తిరుచూర్, జూలై 27

తిరుచూర్ సమీపంలోని వరంద్రపల్లిలో నిన్న జరిగిన కొట్లాటకు కారకులైవారిని ఈనేల ఉదయం పోలీసులు అరెస్టు చేశారు. అక్కడ కాంగ్రెసువారు ఒక కమ్యూనిస్టు కార్యకర్తపై జరిపిన అత్యాచారాన్ని నిరసిస్తూ కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు సానుభూతిపరులూ నిన్న కొంత ఊరేగింపు జరపడమూ, ఊరేగింపుపై కాంగ్రెసువారు దాడిచేయడమూ, ఆ సంఘర్షణలో కొందరుచనిపోవడమూ పాఠకులకు తెలిసినవే.

ఈనేల అరెస్టయినవారిలో ఎనిమిదిమంది నిన్నటి కొట్లాటలో గాయపడినవారే వీరిని పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు.

యువకుని ఆత్మహత్య

కృష్ణా బారేజీవద్ద

విజయవాడ, జూలై 27

దాదాపు 18 సంవత్సరాల వయస్సుగల యువకుడు నేటి సాయంత్రం సుమారు 6-30 గంటలకు కృష్ణాబారేజి గోడమీదనుండి నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకొన్నాడు.

గోడమీద కాకిరంగుకల మంచి చదలిపెట్టాడు. అందులో "నా సత్యనారాయణ, పాట్టిపాడు, కన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా" అనే చిరునామాగల ఒక చిటీ వుంది. అయిదు రూపాయల డబ్బు కూడా వుంది. పోలీసు విచారణ జరుపుతున్నది.

పశ్చిమజర్మనీకి రష్యా అధిక్షేపణ

బాన్, జూలై 26

పశ్చిమాసియా ప్రాంతానికి అమెరికా సేనలను రవాణా చేయటానికి పశ్చిమజర్మనీ ప్రభుత్వం తమ దేశంలో విమాన స్థావరాలను అమెరికాకు యిచ్చినందుకు సోవియట్ ప్రభుత్వం అధిక్షేపణ తెల్పింది.

బొంబాయిలోని అతిథిగృహం అమ్మకం

హైదరాబాదు, జూలై 26

బొంబాయిలో పూర్వ హైదరాబాదు రాష్ట్రానికి చెందిన రేసిడెంట్ అతిథిగృహాన్ని చిన్నచిన్న ప్లాట్లుచేసి అమ్మి, అవచ్చిన డబ్బును ఆంధ్ర, మైసూరు, బొంబాయి రాష్ట్రాలకు పంచాలని ఆంధ్రప్రభుత్వం నిశ్చయించింది. ప్రధాన అతిథిగృహాన్ని అద్దెకు ఇవ్వడానికి నిశ్చయించారు.

కృష్ణ నీటిమట్టం

విజయవాడ, జూలై 28

కృష్ణానది ఆనకట్ట వద్ద నీటిమట్టం 18.1 అడుగులు వున్నది.

రష్యా చైనాల ఆర్థిక పాటవం

కెనడా ప్రధాని కంగారు

అటావా, జూలై 27

ప్రపంచ ఆర్థిక రంగంలో కూడా సోవియటు, చైనాకేళల విజృంభణ ఉధృతంగా ఉన్నదనీ, పశ్చిమ రాజ్యాలు దీనిని తట్టుకోవాలంటే "అంతర్జాతీయ ద్రవ్యనిధి"నీ, ప్రపంచ బ్యాంకునూ బాగా బలపరచడం అవసరమనీ కెనడాప్రధాని జాన్ డీఫెన్ బేకర్ కెనడా కామన్సు సభలో గత రాత్రి ప్రసంగిస్తూ అన్నారు.

అంతర్జాతీయ ద్రవ్య నిధిలో సభ్యత్వంగల దేశాలు తమ చందాలను నూటికి యాభైవంతులు పెంచాలనికూడా ఆయన సూచించారు.

తుంపాల పంచదార కార్మికులకు ఒకనెల బోనసు

ట్రిబ్యునల్ తీర్పు

హైదరాబాద్, జూలై 27

తుంపాల పంచదార ఫ్యాక్టరీ కార్మికులకు ఒక నెల జీతం బోనస్‌గా యివ్వవలసిందిగా పారిశ్రామిక ట్రిబ్యునల్ తీర్పు చెప్పింది. మేనేజిమెంటు తొలగించిన పనివారిలో నిమయం లో ఇద్దరు తొలగింపు మాత్రమే సక్రమమైనదని తీర్పులో చెప్పారు.

కుర్లా ఆటో మోబైల్స్ కార్మిక సమ్మె విరమణ

బొంబాయి, జూలై 27

కుర్లా ఆటోమోబయిల్స్ పరిశ్రమ యజమానులకు, కార్మిక ప్రతినిధులకు మధ్య ఒప్పందం తటస్థించిన ఫలితంగా, గత నాలుగు మాసాలుగా సాగుతున్న సమ్మె విరమించబడుతుందని కుర్లా ఆటోమోబయిల్స్ కార్మిక ప్రతినిధివర్గ సంఘ కార్యదర్శి శ్రీ వై. ఆర్. సావంత నేటిరాత్రి ప్రకటించారు.

అంతరిక్షంలోకి కొత్తయంత్రం

సోవియట్ శాస్త్రవేత్తలు పంపించినట్లు వార్త

లండన్, జూలై 27

సూర్య రశ్మి ప్రసారంలో వచ్చే మార్పులను రికార్డు చేసి, భూమికి పంపించే యంత్రాన్ని ఒకదానిని సోవియట్ శాస్త్రవేత్తలు అంతరిక్షంలోకి పంపించారు. ఇలాంటి యంత్రాన్ని అంతరిక్షంలోకి పంపడం ఇదే మొదటిసారి.

తాత్కాలిక కరువు భత్యాన్ని పెంచాలి

కేంద్ర ప్రభుత్వోద్యోగుల జాతీయ కార్యవర్గం సూచన

న్యూఢిల్లీ, జూలై 27

వేతన నిర్ణాయక సంఘంవారు రెండవ తప్పాకూడా తాత్కాలిక కరువు భత్యాన్ని యివ్వనలసిందిగా కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘ సమాఖ్య జాతీయ కార్యవర్గం నేడొక తీర్మానంలో కోరింది.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై పైనిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ తీర్మానంతోపాటు మరికొన్ని తీర్మానాలను కూడా సమాఖ్య అధ్యక్షుడు శ్రీ నాథ్ పాయ్ (ఎం. పి) నేడు పత్రికలవారికి విడుదలచేశారు.

జీవనవ్యయం బాగా పెరిగిపోవడం వల్ల ఇటు జీతాలుపెరగక ప్రభుత్వోద్యోగుల స్థితిగతులు చాల దుర్భరంగా వుండటంవిషయమై గతంలో కత్తిడి తెచ్చినందువలనే నిర్ణాయక సంఘంవారు రు. 5 లు తాత్కాలిక కరువుభత్యాన్ని మంజూరు చేశారు. "తమ ముందున్న సమస్యలపై నిర్ణయాలు తీసుకొని, ప్రభుత్వానికి సిఫార్సులుచేయడానికి వేతన నిర్ణాయక సంఘానికి మరికొన్ని నెలలైనా పడుతుంది. ఈలోపుగా అన్ని ఆహారవస్తువులధరలు పెరిగాయి. పెరుగుతున్నాయి. అందువేళలోగడ నిర్ణయించిన కరువుభత్యాన్ని తాత్కాలిక సౌకర్యార్థమైనా తగినంత విధంగా పెంచాల్సి వుంటుందని కోరుతున్నాము"అని తీర్మానంలో వుంది.

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు సంబంధించినంతవరకు 'పని సామర్థ్యత కుంటుపడుతుంద'న్న విషయాన్నిగూర్చి ప్రస్తావిస్తూ మరో తీర్మానంలో యిలా తెలియజేశారు. పరిపాలనా రంగంలో అనేక అవకతవకలు, లోపాలు అన్నాళ్ళున్న పౌకర్యాలు తగ్గినా, ఆయా శాఖలకు చెందిన కార్మికులంతా పని సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలనేదృష్టితో సాధ్యమైనంత కష్టించి పనిచేయడానికిగాను కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘ సమాఖ్య అనుబంధసంస్థలన్నీ కృషి చేయాలి."

కొంతమంది ఆఫీసర్లు జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని, కార్మికులంటే వెగటుగా చూడడంకూడ కద్దు అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల జీవన పరిస్థితులదృష్ట్యా, వేతన నిర్ణాయక సంఘంవారు ఎట్టి ఆలస్యమూ లేకుండా త్వరలోనే తమ నివేదికను 1958 ఆగస్టునాటికల్లా వెల్లడించాలని కార్యవర్గంవారు మరో తీర్మానంలో కోరారు.

కలకత్తాలో ప్రదర్శనలు

శ్రీ నెహ్రూకు విజ్ఞాపనపత్రం సమర్పణ

కలకత్తా, జూలై 27

పశ్చిమ బెంగాలోని ముర్షిదాబాద్ జిల్లాలో ఫరక్కాబద్ద గంగా బ్యారేజీని నిర్మించాలనీ, బెంగాల్ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అడెంతో సహాయకారి కాగలదని నినాదాలిస్తూ వేయియుంది ప్రజలు ఈ నేల రాజభవనం ముందు ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనకు రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జితిన్‌చక్రవర్తి, శ్రీ సుభాస్ పాల్ నాయకత్వం వహించారు. వీరిద్దరూ రాజభవన్‌లో ప్రధాని నెహ్రూను కలుసుకొని ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

మునిసిపాలిటీగా మొగల్తూరు పంచాయితీ అవతరణ

ఆంధ్రప్రభుత్వ గెజిట్ ప్రకటన

హైదరాబాద్, జూలై 27

పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు పంచాయితీని మునిసిపాలిటీగా గుర్తించినట్టు ఆంధ్రప్రభుత్వ గెజిట్‌లో ప్రకటించారు. (వి. వి.)

నిజాం షుగర్ ఫ్యాక్టరీలో కార్మికనాయకుని నిరాహారదీక్ష

హైదరాబాద్, జూలై 27

ఎంతో కాలంగా అపరిష్కృతంగా వుంటూన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల కోర్కెలను ఆగస్టు 9 లోపు పరిష్కరించనట్లయితే ఆదే తేదీన నిరాహారదీక్ష పూనడానికి తాను సిద్ధంగా వున్నట్లు మజ్దూర్ కిసాన్ మజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గిరి నిజాం షుగర్ ఫ్యాక్టరీ యజమానులకు నోటీసు యిచ్చారు.

నిజాం షుగర్ ఫ్యాక్టరీలో 18 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. (వి. వి.)

హైదరాబాద్‌లో గత వారం రోజుల్లో మరొక 10 మందికి మెదడు జబ్బు సోకినందున ఆసుపత్రులలో చేర్చారు.

సోవియట్ యూనియన్‌లోని బాల్టిక్ రాష్ట్రంలో మొదటి అణుశక్తి ఉత్పాదక యంత్ర నిర్మాణం పూర్తికావచ్చింది.

ఫ్యూడల్ వ్యవస్థను సుస్థిరంచేసే భూసంస్కరణల బిల్లు

మాజీ కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ. శ్రీరాములుగారి విమర్శ

హైదరాబాద్, జూలై 25

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తయారుచేసిన కౌలుదారుబిల్లు తెలంగాణా రైతాంగానికి ఏమాత్రం తోడ్పడదని మాజీ శాసన సభ్యుడు, న్యాయవాది అయిన శ్రీ జి. శ్రీరాములుగారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

కేంద్రప్రభుత్వం ప్రణాళికా సంఘం తెచ్చిన పత్తిడి ఫలితంగానే ఎదోవిధంగా వైశాఖలే భూసంస్కరణల బిల్లును రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దానిని ప్రచురించింది అని ఆయన అన్నారు.

సంవత్సరానికి రు. 5400 ల ఆదాయం వచ్చే భూమిని పరిమితిగా పెట్టడం తెలంగాణా రైతాంగంతో సంబంధం లేకుండా చేసిన నిర్ణయమని విమర్శించారు.

ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము రూపొందించిన భూసంస్కరణల బిల్లు తిరోగమనానికి తోడ్పడుతుంది తప్ప, ఫ్యూడల్ వ్యవస్థనిర్మూలనకు ఎంతమాత్రం తోడ్పడదని, ఈ బిల్లు ఆంధ్ర కాంగ్రెస్ శాసనసభ్యుల పత్తిడికి అనుగుణంగానే రూపొందించబడ్డదని శ్రీరాములుగారు తెలియజేశారు. ఈ బిల్లును ఆమోదించడంద్వారా, కౌలుదార్లని బేదఖల్ చేయడానికి భూస్వామ్య వర్గాలకు అవకాశం కల్గించడమే కాగలదని విమర్శించారు. ఈ బిల్లును ప్రతిఘటించాలని తెలంగాణా శాసన సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్షాల అనుచిత వైఖరి

నెహ్రూ విమర్శ

కలకత్తా, జూలై 27

భారతదేశంలో ప్రతిపక్షాలు అంతకంతకూ నిర్మాణాత్మక దృక్పథాన్ని విడనాడుతున్నవని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో విమర్శించారు.

కాంగ్రెసు ఎప్పుడు కూలిపోతుందా, ఆ స్థానాన్ని ఎప్పుడు ఆక్రమిద్దామా అని కొన్ని ప్రతిపక్షాలు ఆంగలార్చుకొని కూర్చున్నవని ఆయన ఆరోపించారు. కాంగ్రెసులో కొన్ని లోపాలున్నమాట నిజమేనని శ్రీ నెహ్రూ అంగీకరించారు.

ప్రపంచంలో ఈనాడు పాత, కొత్తలమధ్య మేలుకలయికనుసాధించవలసిన అవసరం యెంతేం కలదు. యువకులను నిందించి ప్రయోజనం లేదు యువతరంవారి మనస్సులను అర్థం చేసుకోవలసిన అగత్యం ఎంతో వుందని ప్రధాని నెహ్రూ చెప్పారు.

శ్రీ నెహ్రూ జరిపిన పత్రికా గోష్ఠిలో రక్షణమంత్రి శ్రీ కృష్ణ మేనన్, బెంగాల్ ముఖ్యమంత్రి బి. సి. రాయ్, కేంద్ర శాస్త్ర పరిశోధనమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్‌గార్లు కూడా పాల్గొన్నారు.

భారతదేశంలో వ్యవసాయాభివృద్ధిని సత్వరంగా సాధించకపోతే, దేశాన్ని పారిశ్రామికపరంగా మెరుగుపర్చటం సాధ్యంకాదు. అద్యతనభావిలో మనదేశంలో వ్యవసాయోత్పత్తిని 300 రెట్లకు పెంచటానికి అవకాశం కలదని తాను భావిస్తున్నట్టు ప్రధానినెహ్రూ చెప్పారు.

శ్రీ కోకా సుబ్బారావుకు పౌరసన్మానం

రాజమండ్రిలో

రాజమండ్రి, జూలై 25

రాజమండ్రి వాస్తవ్యులు, ఆంధ్రప్రదేశ్ మాజీ హోం మినిస్టర్, ప్రస్తుతం సుప్రీం కోర్టు న్యాయమూర్తియైన శ్రీ కోకా సుబ్బారావుగారికి రాజమండ్రి పురపాలక సంఘంవారు నిన్న సాయంకాలం మ్యూజియం హాలులో పౌరసన్మానం జరిపారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ బచ్చు సత్యానందంగారు సన్మాన పత్రం చదివారు.

'మైనింగ్ స్కూలు సికింద్రాబాద్‌లో వుండడంవల్లనష్టమేమిటి' కేంద్రమంత్రి స్వర్ణసింగ్ అభిప్రాయం

హైదరాబాద్, జూలై 27

బొగ్గుగనులకు సంబంధించిన పాఠశాల సికింద్రాబాద్‌లో వుండడం వల్ల, తరఫీదు పొందడానికి విద్యార్థులకు ఆటంకం కాబోదని కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడొక ప్రశ్నకు జవాబుచెబుతూ అన్నారు.

అందుచేత మెంట్టుకెలుకట అనకన్నట్లు కొత్తగూడెంలో కాక, సికింద్రాబాద్‌లో మైనింగ్ స్కూలు వుండడంవల్ల నష్టమేమీలేదని ఆయన అన్నారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి ప్రధాన లక్ష్యమని, ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలని క్షేత్రీయ ప్రాముఖ్యం క్రిందకు వస్తాయని మరో ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

హైదరాబాద్‌లో సంయుక్త కార్మిక మహాసభ

హనుమంతరావు కమిటీ సూచనపై ప్రభుత్వ నిర్ణయాలకు నిరసనగా

హైదరాబాద్, జూలై 28

హనుమంతరావు కమిటీ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు గాను ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, హిందూమజ్దూర్ సభల సంయుక్త ఆధ్వర్యాన జూలై 31 సాయంత్రం హైదరాబాద్‌లో ఒక బహిరంగసభ ఏర్పర్చబడింది.

ఈ రెండు కేంద్ర కార్మిక సంఘాలకు అనుబంధ సంస్థలగావున్న కార్మిక సంఘాలన్నీ ఈ మహాసభను జయప్రదంచేయాలని కోరారు.

ఈసభలో శ్రీ మద్దూరి నరసింహయ్యగారు, శ్రీ సత్యనారాయణరెడ్డి, శ్రీ మహతాబ్ సింగ్, శ్రీ గోవిందారావు ఉపన్యసిస్తారు. (వి. వి.)

ఢిల్లీకి నెహ్రూరాక

కలకత్తా, జూలై 28

ప్రధాని నెహ్రూ యీరోజు ఇక్కడి నుండి ఢిల్లీకి విమానంలో వెళ్ళారు.

వేలం ప్రకటన

నేను గద్దె వెంకట్రాయుడుగారి భార్య రంగనాయకమ్మ, సూర్యదేవర త్రిరంగంగార్లవల్ల ది 25-7-58వ తేదీన విక్రయ ఎగ్రిమెంటు ద్వారా పొందిన మెంగళ్ రాజపురం గ్రామంలోని N. T. S No 24 విజయవాడ మునిసిపల్ వార్డు నెం 27 లు 648 చ॥ గజాల నివేశ స్థలం విక్రయించబడును. కావలసినవారు శ్రీ పాటిబండ సుందరరావు పంతులు అడ్వొకేటుగారిని కలిసి మాట్లాడవచ్చును.

కావూరేని గోపాలకృష్ణయ్య.
27—7—1958.

జాడ తెలిపిన బహుమతి

నా కుమారుడు మోహనరావు-వయస్సు 16 సం॥ల చాయవాడు. నోటిలో శాల్పిపచ్చు. ఎత్తు 5 అ. 4 అం. సన్నగా వుండును. లోదితల S. S. L. C. బ్యాసయి నాడు. ఆచూకి తెలిపిన తగిన బహుమతి ఇవ్వగలం.

ఆలపాటి మాణిక్యాలరావు
మానికొండ - కృష్ణాజిల్లా.

హెర్క్యులిస్ నిజానికి సైకిల్‌కంటె ఎక్కువైనది...

అది జీవిత భాగస్వామి

ఇండియా ప్రతి ఒక్కరు సైకిల్ త్రొక్కకపోయినా, ఒక హెర్క్యులిస్ కొని ఉంచుకుంటే, అది కుటుంబంలో అందరికీ ఉపయోగపడుతుంది. "అవ్వకు మందు తెచ్చేదా?" "నాన్నగారు అలసిపోయి ఉంటారు. మార్కెటునుంచి కూరలు తెచ్చేదా?" హెర్క్యులిస్ సైకిల్ ఉంటే, చిన్నచిన్న పనులకు పోయివరావడానికి ఎల్లప్పుడూ తమంత తాము సిద్ధమయేవాళ్ళు చాలమంది ఉంటారు జీవితంలో మనకికి హెర్క్యులిస్ ఉపయోగపడినంత కాలం పనికివచ్చే ఇతర వస్తువులు బహు కొద్దిగా ఉంటవి.

శ్రేష్ఠమైన సైకిళ్ళను తయారుచేయటంలో దాదాపు 50 సంవత్సరాలు గడించిన అనుభవంతో టి. ఐ. సైకిల్స్ వారి అమృత్సర్ కర్మాగారంలో హెర్క్యులిస్ దృఢంగాను, నిర్దుష్టంగాను తయారుచేయబడింది. అది అందంగా ఉంటుంది. ఏమాత్రం శ్రమ లేకుండా సాఫీగా నడుస్తుంది. అందువల్ల ఈ రోజుల్లో మీరు కొనగల సైకిళ్ళలో హెర్క్యులిస్ శ్రేష్ఠమైనది.

మీ సైకిల్ మీకు పెట్టుబడి
హెర్క్యులిస్
మీ డబ్బుకు ఉత్తమమైన ప్రతిఫలం



తయారీ: టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మద్రాసు

TIC 311

సంపాదకవర్గం: [illegible]